THE LARGEST CIRCULATED TELUGU DAILY FROM THE CAPITAL

గోలకొండ పత్రిక

Estd. 1926 100236

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి, ఎం. ఏ

Regd. No. H. 92

సంపుటి: 19 సంచిక: 4 ** హైద్రాబాద్, మంగళవారం, 4-1-1966 ** 4 పేజీలు 7 పైసలు

గోలకొండ పత్రిక చందారేట్లు

సంవత్సరానికి	రు. 27-00
అర్ధ సంవత్సరానికి	14-00
మూడు నెలలకు	7-00
విడిగా వీ	7 పైసలు
ఆదివారం సంచిక	10 పైసలు

మూడు నెలలకు తక్కువ చందా తీసుకోబడదు.

ఇండో-పాక్ సేనానుల సమావేశం: మరోనాటికి వాయిదా

న్యూఢిల్లీ, జన 3: సమితి ఆధ్వర్యాన ఇండో-పాక్ సేనల ఉపసంహరణ వ్యవహారాలపై ఉభయదేశాల సేనాధిపతుల సమావేశం నేడు లాహోర్‌లో జరిగి తిరిగి మరో తేదీన అమృతసర్‌లో జరిగేట్లు వాయిదా పడింది. అసలు అమృతసర్‌లో రేపే ఈ సమావేశం జరగాల్సి ఉండగా వాయిదాకు కారణాలు తెలుపబడలేదు. నేటి సమావేశానికి భారత ప్రతినిధులుగా లెఫ్టినెంట్ హర్‌బక్ష్ సింగ్, లెఫ్టినెంట్ కర్నల్ టి.ఎన్. పాండే; పాకిస్తాన్ ప్రతినిధులుగా లెఫ్టినెంట్ జనరల్ జక్కార్ రానా, బ్రిగేడియర్ గుల్ హసన్ ఖాన్, లెఫ్టినెంట్ కర్నల్ రియాత్ అహ్మద్, లెఫ్టినెంట్ కర్నల్ ఎన్. ఎం. హసన్‌లు హాజరయినారు.

తాష్కెంట్ నగరంలో ప్రధాని శాస్త్రికి ఆదరపూర్వక స్వాగతం

ప్రధాని విశ్వాసం కోల్పోయి నట్లయినందుననే రాజీనామా

శ్రీ టి. టి. కె. విపులీకరణ

"చట్టరీత్యానైనా స్వార్థశక్తుల నెదుర్కోవలసి వచ్చే ఏ ఆర్థిక మంత్రికైనా ఈ పాట్లు తప్పవు"

న్యూఢిల్లీ, జనవరి 3

ఆర్థికమంత్రిపట్ల ప్రధానికి విశ్వాసం తొలగిపోయిన పరిస్థితిలోనే తాను రాజీనామా చేయవలసివచ్చిందని నేడు విలేఖరుల గోష్ఠిలో శ్రీ టి. టి. కృష్ణమాచారి తెలియజెప్పారు. ప్రధానికి, ఆర్థిక మంత్రికి గల సంబంధం ప్రత్యేకమైనదనీ అది అంతరికంగా ప్రవృద్ధం కావలసిందే గాని బయటివారి అజమాయిషీద్వారా ద్రువపరచబడవలసినది కాదని శ్రీ టి. టి. కె. అన్నారు.

తనపై ప్రతిపక్షాలవారు రాష్ట్రపతికి అరోపణలప్రకటన అందజేసిన విషయాన్ని నేటి పత్రికాగోష్ఠిలో ప్రస్తావించారు. ఇటువంటి అరోపణలవల్ల ప్రజల మనస్సుల్లో అసత్య మిథ్యత్వం వృద్ధి కాగలదని ఇటువంటి సందేహాలుతీర్చబడనంతవరకూ ఏమంత్రికూడా-ఇక ఆర్థిక మంత్రి మరీ ఎక్కువ-పనిచేయ కూడదనీ ఈపరిస్థితుల్లో కూడా ఇంకా పదవిలో ఉండడమంటే కర్తవ్యాన్ని పాటించకపోవడమే కాబట్టి తాను పదవీత్యాగం కావలసిందేనని శ్రీకృష్ణమాచారి విలేఖరులకు తెలియజెప్పారు.

ఈగోష్ఠిలో శ్రీ టి. టి. కె. తనకూ ప్రధానికి మధ్యజరిగిన ప్రశ్నోత్తరాలను పత్రికలకు విడుదల చేశారు.

ఇటువంటి వ్యవహారం వచ్చినప్పుడు విచారణా సంఘాన్ని వేయవలసిన ప్రాతిపదిక నేరం రుజువైనట్లు తేలితే పొంతంగా తేల్చేబాధ్యతను ప్రధాని వహించవలసి వస్తుంది. ప్రజాభిప్రాయము, పార్లమెంటు దృక్పథమూ గమనించి స్వతంత్ర నిష్పాక్షిక వ్యక్తిగా భావించబడే పైటివారి అభిప్రాయాన్ని స్వీకరించడమే అవసరమైనప్పుడు మంత్రిమండలి కార్యక్రమాలు వ్యవస్థనడుపడము కష్టమని శ్రీ కృష్ణమాచారి అన్నారు.

ప్రధాని నిర్ణయం ప్రకారము తన ప్రవర్తన ఏమీ అక్షేపణీయము కాదని అన్ని భాగాలూ స్వయముగా పరిశీలించి ప్రధాని భావించిన్నట్లయితే మరొకరి అభిప్రాయాన్ని స్వీకరించవలసిన అవసరమేలేదని కూడా ఆర్థిక మంత్రి వాదించారు. ఒకవేళ నిజంగా విశ్వాసమేలేనిపక్షంలో పైటివారొకరు తనకు అనుకూలముగా అభిప్రాయము తెలిపినా విశ్వాసం వీర్పడే అవకాశం ఉండదని శ్రీ టి.టి.కె. అన్నారు.

రాజకీయరంగంలోను వ్యక్తిగత వ్యవహారాల్లోనూ అసంతృప్తి పరులైన వ్యక్తులు ఏవేవో కాగమ్మ అరోపణలు నాలుగుచేసి ప్రభుత్వములోని వ్యక్తుల నిజాయితీపై అపనమ్మకాలు పుట్టించి నెట్టుకపోయే ధోరణులు వచ్చినందుకు శ్రీ టి. టి. కె నేడు విచారం వెల్లడించారు.

11 మంది ప్రతిపక్ష సభ్యులు తనపై రాష్ట్రపతికి అందజేసిన అరోపణల పత్రంలోని కొన్ని అరోపణలకు శ్రీ టి. టి. కె. జవాబిచ్చారు. ఏమైనప్పటికీ అసలుసమస్య వారు చెప్పుకొనుటంటి వ్యాపార వ్యవహారాలతో సంబంధం కలిగిఉంటున్నారన్నదిశారు. నిజానికి నేను మంత్రిగా పనులేమైనా చేశానా అన్నదే అసలు సమస్య కాబాలి అని శ్రీ టి. టి. కె అన్నారు.

నా కుమారులకు లేదా నా మిత్రులకు సంబంధించిన వ్యాపార వ్యవహారాలంటూ వారికి అనుకూలముగా నేను నిర్ణయించినట్లు అరోపించడంలో అర్థంలేదు. ఆ నిర్ణయాలు అప్పటి ప్రధాని, లేదా ఆ ప్రధాని నిర్ధారించిన మంత్రి తీసుకొన్నవేగాని నేను గైకొన్న నిర్ణయాలు కావు అని శ్రీ టి-టి-కె-పేర్కొన్నారు. తాను కొన్ని అరోపణలకు ఇచ్చిన జవాబులు దృష్ట్యా సురో నిష్పాక్షిక న్యాయవేత్త అభిప్రాయపడుతూ గైకొనకుండానే అరోపణలప్రకటనగురించి ఒక నిర్ణయానికి రావడం ఏమంత భయపడవలసిన విషయమేమీ కాదని శ్రీ టి-టి-కె-అన్నారు. రక్షణశాఖకైనా పనే స్వార్థశక్తులపై చర్యలు తీసుకోవలసి వచ్చే ఏ ఆర్థికమంత్రికయినా ఈపాట్లు తప్పవు. తన రాజీనామాను గురించి ప్రముఖ వ్యాపారస్తులు పారిశ్రామిక వేత్తలు రెండు మూడు దినాలుగా చేస్తున్న వ్యాఖ్యానాలు ప్రకటనల్లో ఏవే సంగతులు అర్థమవుతాయి అని శ్రీ టి-టి-కె-పత్రికావిలేఖరులతో అన్నారు.

ప్రధానికి శ్రీ టి. టి. కృష్ణమాచారి డిసెంబరు 14 న తాశీఖాసారిశేఖ వాస్తూఖర్చు తగ్గించేవిషయమై మిగతా మంత్రులు పరిశీలించడం జరిగిందని సూచించారు రాష్ట్రాలుకూడా ఆర్థికక్రమములో క్రమశిక్షణతో వ్యవహరించడం లేదు కాబట్టి తనకుతోచినదని ఆయన వాపోయారు. పైగా కొందరు కేంద్రమంత్రులు రోజూ పనిగట్టుకొని తనపై ప్రచారంచేస్తూ ప్రభుత్వ వ్యవహారాలన్నింటికీ తానే కారణమైనట్లు తెలుపుతూ వచ్చారని శ్రీ టి. టి. కె. వెల్లడించారు.

ఈలేఖకు డిసెంబరు 29 న ప్రధాని శ్రీ శాస్త్రి జవాబిస్తూ అన్నిప్రశ్నల్ని జాగ్రత్తగా పరిశీలించి రహస్యంగా తనకు అభిప్రాయం తెలుపవలసిందిగా తాను భారతప్రధానన్యాయమూర్తిని కోరుతానని వారాయన. అరోపణలపై విచారణ జరిపించవలసిన అవసరమేమీ లేదని తాను ఒకవేళ నిర్ణయించినా అది ప్రజలకూ పార్లమెంటుకూ నమ్మకంగా ఉండాలని తానైతే భావిస్తున్నట్లు ప్రధాని వారాయన. ఇందుకు మరువాడే శ్రీ టి.టి.కె. జవాబు కూడా ఈపద్ధతికి పరైనదికాదనీ మున్ముందుకు పనికివచ్చే విధానంకాదనీ అక్షేపణతెలిపారు. డిసెంబరు 31 సాయంత్రము తాను ఆర్థికమంత్రిపదవికి రాజీనామా ఇస్తానని శ్రీ టి.టి.కె.,ఆలేఖలో ప్రధానికి వారాయన. 31 వ తేదీన ప్రధాని శ్రీ శాస్త్రి శ్రీ టి.టి.కె. మంత్రిమండలి నుండి రాజీనామా చేయడంపట్ల విచారము వ్యక్తంచేసి రాజీనామా ఆమోదించడానికి సిఫారసుచేస్తున్నట్లు ప్రకటనచేశారు.

భారతీయ ఇంగ్లీషు రచయిత మృతి

లండన్, జనవరి 3

భారతదేశపు ప్రఖ్యాత ఇంగ్లీషు రచయిత డాక్టరు సుధీర్ ఘోష్ గత గురువారం లండన్‌లో అకస్మాత్తుగా చనిపోయారు. వీరివయస్సు 66 సంవత్సరాలు.

డాక్టర్ ఘోష్ పశ్చిమ బెంగాలులోని బుర్దాన్‌లో జన్మించారు. హైకోర్టు జడ్జీగా పనిచేసిన సర్ బిపిన్ బిహారీ ఘోష్ కుమారుడు.

భవననిర్మాణ వస్తువుగా మంచు

మాస్కో, జనవరి 3 (టాస్) నుంచు మానవునికి శత్రువు కాదన్న విషయం బాగా బాలముక్తికమే ఋజువు చేయబడింది- దానిని మానవుడు తన కు కావాలంటే అనుకూలముగా మార్చుకోవచ్చు. అలా చేసుకోవడము అతనికి తెలియాలి అంతే.

సోవియటు దేశములో మంచు వస్తువులను భద్రపరచే నిర్మాణాలకు ఉపయోగింపబడుతూ వచ్చింది. వేసవికాలములకు కప్పులుగా కూడా మంచు ఉపయోగింపబడుతుంది. సోవియటుదేశం ఉత్తర దిశలో అంవిద్యుత్ కేంద్రాలలోనిదాములలో మంచు నింపబడుతూ వుండేది. అనావృష్టికి లోనవుతున్న యకుతియా రిపబ్లిక్ దక్షిణ మండలాల్లో గూడా మంచునీటి వనరుల కోసం ఉపయోగింపబడుతున్నది.

నిర్మాణ వస్తువుగా మంచుకు మంచిభవిష్యత్తు వున్నది.

బంగారు బాండ్ల ఆదరణకు వరంగల్‌లో విశేష ప్రచారం

వరంగల్, జనవరి 3

బంగారుబాండ్ల పథకానికి ప్రజలు విరివిగా పెట్టుబడి పెట్టేట్లు ప్రోత్సహించుటకు వరంగల్‌లో ప్రత్యేక కార్యక్రమం అమలుజరుపబడుతున్నది.

తెలంగాణా ప్రాంతీయ సంఘాధ్యక్షులు శ్రీ హయగ్రీవాచారి, కానపత్యులు శ్రీ నాగభూషణరావు, ముగిపివల్ చెయిర్మన్ శ్రీబుచ్చయ్య వరంగల్‌లో పొయలను కలుసుకుని ప్రచారము చేస్తున్నారు.

తాష్కెంట్ సమావేశం విజయవంతం కావాలని యుగోస్లావియా ఆకాంక్ష

బెల్గ్రేడ్, జనవరి 3

భారత - పాకిస్తాన్ సంబంధాలు మెరుగు పరచుటకు తాష్కెంట్ సమావేశం తొలిమెట్టు కాగలదని యుగోస్లావియా ప్రభుత్వ వర్గాలవారు ఆశిస్తున్నారు.

యుగోస్లావియా భారత దేశపు వాదనకే అంతరమూ వచ్చింది, కాశ్మీరు భారత దేశాంతర్భాగముగా గుర్తించింది. పాకిస్తాన్‌దురాక్రమణను కైవాలోన్యాన్ని నిరసించింది.

ఆసియాలో సుస్థిర శాంతికి భారత-పాకిస్తాన్ దేశాల సఖ్యత అవసరమని యుగోస్లావియా విశ్వసిస్తున్నది. ఉభయ దేశాలమధ్య కైవానికి కాశ్మీరు సమస్య కారణం కనుక, ఈవివాదాన్ని శ్రీ శాస్త్రి అయూబ్ ఎలాగయినా పరిష్కరించుకొంటారన్న విశ్వాసాన్ని ప్రభుత్వవర్గాలువ్యక్త పరచుతున్నాయి.

ఆంధ్రప్రదేశ్ ఉత్తర జిలాలకు తుఫానువల్ల అధిక వర్షాలు

హైదరాబాదు, జనవరి 3

బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం ఫలితంగా వచ్చిన తుఫానువల్ల రాజధాని నగరానికి విశాఖపట్టణం తూర్పు పశ్చిమ గోదావరి కృష్ణా జిల్లాలో వైర్‌లెస్ కమ్యూనికేషన్స్ సంబంధాలు తెగిపోయినవి. ఈ తుఫాన్ విశాఖపట్టణం సమీపంలో ఆంధ్ర కోస్తామధ్యభాగ రాష్ట్రపు ఉత్తర జిల్లాలమీదుగా వయనిస్తున్నది. ఈ ప్రాంతంలో భారీ వర్షాలుపడే సూచనలున్నవి.

నేటినుండి పాక్ అధ్యక్షునితో మంతనాలు ప్రారంభం

తాష్కెంట్, జనవరి 3

భారత ఉపఖండంలో శాంతి స్థాపనకు ఉద్దేశించి రష్యా ప్రోద్బలంతో ఏర్పాటైన ఇండో-పాక్ శిఖరాగ్రచర్చల్లో పాల్గొనేందుకు భారతప్రధాని శ్రీ లాల్‌బహద్దర్ శాస్త్రి, పాక్ అధ్యక్షుడు అయూబ్‌ఖాన్‌లు నేడు తాష్కెంటు నగరము చేరారు. ఉజ్బెక్ సోవియటు సోషలిస్టు రిపబ్లిక్ మంత్రిమండలి మందిరంలో రేపుఉదయం ఇరువురూ మంతనాలు ప్రారంభిస్తారు. తొలుత రష్యా ప్రధాని కోసిగిన్ ఇరువురికి స్వాగతం తెలిపి వైదొగుతారు. పిమ్మట శాస్త్రి, అయూబ్‌లు ఇండో-పాక్ వ్యవహారాలన్నీ మాట్లాడుకోగలరని తెలుసున్నది.

తాష్కెంట్ నగరము నే- అతి ముచ్చటగా అలంకరించబడింది. తాష్కెంట్ ప్రజలూ, రష్యాప్రధాని కోసిగిన్ భారతప్రధాని శ్రీలాల్ బహద్దర్ శాస్త్రికి సమాదరపూర్వకముగా స్వాగతమిచ్చారు. శ్రీ శాస్త్రి కన్న రెండుగంటల ముందుగా అయూబ్‌ఖాన్ కాబుల్ నుండి పెషావర్ మీదుగా తాష్కెంట్ చేరాడు నేడు తాష్కెంట్ నగరం ప్రశాంత వాతావరణంతో సూర్యకాంతి కోలితంగా ప్రకాశిస్తున్నది.

అయూబ్‌కు భారతదేశం తరపున మాస్కోలోని భారత రాయభారి శ్రీ టి-ఎన్-కౌల్ స్వాగతం చెప్పారు. అలాగే శ్రీశాస్త్రికి పాకిస్తాన్ రాయబారి స్వాగతంపలికారు.

భారతప్రధాని శ్రీశాస్త్రి శ్వేతవస్త్రాలు ధరించి పసిండియా విమానంనుండి దిగి సోవియట్ భూమిపై కాలుపెట్టారు. మీకు స్వాగతమివ్వడానికి ఎంతో సంతోషిస్తున్నాను అని కోసిగిన్ కరచాలనం చేస్తూ అన్నారు. ఆరోగ్యం గురించి క్షేమ సమాచారాలడిగి కోసిగిన్ ఇండో-సోవియట్ స్నేహాన్ని ప్రస్తావించారు. ఈ మంతనాలు ఏర్పాటు చేయడం మీ ఔదార్యానికి నిదర్శనమని ప్రధాని శ్రీశాస్త్రి అభినందనలు తెలిపారు.

సోవియట్ భూమిపై మీకుస్వాగతం అకాంక్షిస్తున్నామని కోసిగిన్ అన్నాడు. ప్రధానిగా వచ్చిన విదేశాంగ మంత్రి సర్దార్ స్వర్ణ సింగ్, రక్షణమంత్రి శ్రీ చ్యవన్, ఇతర ప్రతినిధివర్గ సభ్యులందరితో కోసిగిన్ కరచాలనముచేశాడు. పిమ్మట ఉజ్బెక్ అధ్యక్షులు మహరాం ఎన్. వ్రుద్దిన్నోవా, రష్యారక్షణమంత్రి మార్షల్ రోడియన్ మలినోవిస్కీ, విదేశాంగమంత్రి ఆండ్రీ గ్రోమికో, మార్షల్ డి. సోకోలోవిస్కీలు ప్రధానిశాస్త్రికి స్వాగతం చెప్పారు.

భారత, రష్యన్, ఉజ్బెక్ జాతీయ గీతాలు ఆలపిస్తుండగా ప్రధాని శ్రీశాస్త్రి కోసిగిన్‌తోసహా సైనిక గౌరవవందనము స్వీకరించారు. ఉజ్బెక్ బాలలు ఆయనకు పుష్పగుచ్ఛాలిచ్చారు. అనంతరము శాస్త్రి, కోసిగిన్‌లు ఓపెన్ కారులో శ్రీ శాస్త్రి బసకు వెళ్లారు. దారివెంబడి ఇరుపక్కలా తాష్కెంట్ పౌరులు అధికసంఖ్యలో చేరి స్నేహ సమాదరాల్ని వెల్లడించారు. భారతీయ రష్యా స్నేహం పెంపొందాలని వారు నినాదాలుచేశారు. నగరవీధులన్నీ భారత పాకిస్తాని రష్యన్, ఉజ్బెక్ పతాకాలతో అలంకరించబడింది.

ఇంతకు రెండుగంటలు ముందుకూడా అయూబ్‌ఖాన్ రాగా ఇదేమర్యాదలతో స్వాగతమివ్వబడింది. కోసిగిన్ వెంటవెళ్ళి అయూబ్‌ను బసలోదించి శ్రీశాస్త్రికి స్వాగతమివ్వడానికి తిరిగి విమానాశ్రయానికి వచ్చారు. భారత ప్రభుత్వం తరపున స్వాగతమిస్తున్నాను అని రాయభారి శ్రీ కౌల్ అయూబ్‌తో అనగా ఆతడు "థాంక్యూ" తెలిపాడు.

తమ ప్రయాణం చేసిన విమానము ఇరాన్ భూభాగంమీదుగా ప్రయాణం చేసినందుకు ప్రధాని శ్రీలాల్ బహద్దర్ శాస్త్రి ఇరాన్ రాజుకు అభినందన సుహృద్భావ సందేశాన్ని పంపారు.

శాస్త్రిగారు అయూబ్‌ల ఆగమనం వెనువెంటనే రేడియో ద్వారా టెలివిజన్ ద్వారా ప్రసారమైంది. స్వాగతోత్సవంలో పాల్గొడానికి అనువుగా కార్మికులందరికీ నేటి సాయంత్రం "ఆఫ్" ఇవ్వబడింది.

ఉజ్బెక్ రిపబ్లిక్ కమ్యూనిస్టునాయకుడు షరాఫ్ రాషిదోవ్ సొంత భవనాన్ని శ్రీశాస్త్రికి అనగా ఇచ్చారు.

రష్యన్ అధికారపత్రిక ప్రావడాలో శ్రీశాస్త్రి, అయూబ్‌ల ఫొటోలు ముఖపత్రంలో ప్రధానంగా కుదించబడ్డాయి.

రేపు ఉదయం 11గంటలకు శాస్త్రి అయూబ్‌లు సమావేశమౌతారు. చర్చలు రేపు సాయంత్రం 4 గంటలకు తిరిగి కొనసాగుతాయి.

వర్ధమాన దేశాలలో పరిశ్రమల అభివృద్ధి

పౌ 3,00,000ల విరాళం

లండన్, జనవరి 3

వర్ధమాన దేశాలలో పరిశ్రమల అభివృద్ధికి పౌ 3,00,000లు విరాళముగా ఇవ్వాలని సంకల్పించినట్టు ఐక్యరాజ్య సమితిలో బ్రిటన్ ఇటీవల ప్రకటించినది. వర్ధమాన దేశాలలో పరిశ్రమల నేర్పాటుచేసి ప్రోత్సహించే నిమిత్తము కొత్తగా ఒక సంస్థను ఏర్పాటు చెయ్యాలన్న తీర్మానాన్ని ఐక్యరాజ్య సమితి సర్వసభ ఆమోదించగానే బ్రిటన్ ఈప్రకటన చేసినది.

వర్ధమాన దేశాలలో పరిశ్రమలను ప్రోత్సహించేనిమిత్తము ప్రత్యేకముగా ఒక సంస్థను ఏర్పాటు చెయ్యాలనే ఆలోచన తెచ్చినవారిలో ఐక్యరాజ్యసమితి అధ్యక్షుడు జనరల్ బాడిజ్యాము, అభ్యుదయ సమావేశములో వచ్చినది.

ఈ కొత్త సంస్థకు పాలకవర్గము ఒకటి ఉంటుంది. నిర్వహణ ఖర్చు సమితి బడ్జెట్ నుండి అభిలషించుతుంది. అభివృద్ధిగాంచిన దేశాలలో పరిశ్రమలను ప్రోత్సహించదలిచే దేశాలకు ప్రత్యేకముగా విరాళాలిస్తవి.

వర్కింగ్ జర్నలిస్టుల వేజ్ బోర్డు నివేదిక

త్వరలోనే సిద్ధంకాగలదని కేంద్ర కార్మిక మంత్రి

హైదరాబాదు, జనవరి 3

వర్కింగ్ జర్నలిస్టుల రెండవ వేజ్ బోర్డు అన్ని రాష్ట్రాలను తిరిగి సాక్ష్య సమాదానాన్ని కోరడం జరిగింది. అది త్వరలోనే తన నివేదికను అందచేయగలదని నేడు ఇచ్చటికివచ్చిన కేంద్ర కార్మిక మంత్రి శ్రీ డి. సంజీవయ్య తెలిపారు.

ఢిల్లీ నుండి ఇక్కడికి వచ్చిన వీరు పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ అత్యయిక పరిస్థితి మూలముగా తమ మంత్రిత్వశాఖ యొక్క పెక్కు స్కీములపై ప్రభావంపడిందని దేశంలోని కార్మికుల పరిస్థితుల బాగుచేయడానికి తమ శాఖ కృషి చేయగలదని అన్నారు.

చైనా పాకిస్తాన్ శత్రువర్గాల వల్ల దేశ ప్రజలకు కలుగుతున్న ఆపదలను విశ్లేషణలను మాని ఐక్యభావముతో మెలగుతున్నారని ఇది కీలకమైన సంకేతమని అన్నారు శ్రీ సంజీవయ్య.

ఇప్పటికి 12840 గ్రామదానాలు

వారణాసి, జనవరి 3

1965 సంవత్సరాంతానికి దేశము మొత్తంమీద లక్ష్యమైన గ్రామదానాల సంఖ్య 12840 అని సర్వోదయవార్తా సంస్థద్వారా తెలుస్తున్నది. అన్ని రాష్ట్రాలకన్న బిహార్‌లో ఎక్కువ గ్రామదానాలు-4080 గ్రామదానాలు జరిగినవి. ఆంధ్రప్రదేశ్‌లో జరిగిన గ్రామదానాల సంఖ్య 731.

ముఖ్యమంత్రికి 50 వేలు రక్షణనిధి సమర్పణ

సుందరం ఇండస్ట్రీస్ మేనేజింగ్ డైరెక్టరుదే

నిజాంజాబాదు, జన 3

సుందరం ఇండస్ట్రీస్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ టి-ఎస్- సంజీవం నేడు ప్రత్యేకంగా మద్రాసునుండి నగరానికి వచ్చి జాతీయ రక్షణనిధికై 50 వేల రూపాయల చెక్కును ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డికి అందజేశారు. ప్రయివేటు పారిశ్రామికవేత్తలకు రాష్ట్రప్రభుత్వం అన్ని సౌకర్యాలూ కల్పించగలదని ముఖ్యమంత్రి తమ సమాధానంలో వివరించారు.

జీపుల ఉత్పత్తి హెచ్చింపునకు అనుమతి

బొంబాయి, జనవరి 3

జీపులు, అటువంటి వాహనాలను వస్తుత ఉత్పత్తిస్థాయి 10 వేల నుండి 25 వేలకు పెంచడానికి మెసర్సు మహీంద్ర అండ్ మహీంద్ర లిమిటెడ్ కంపెనీకి కేంద్ర అనుమతి నిచ్చింది- దళవారీగా విదేశీ మారక ద్రవ్యం లభ్యతనుబట్టి ఈఉత్పత్తిలక్ష్యం హెచ్చింపు సాధించ బడగలదు.

ఫిబ్రవరి 1 నుండి రేషనింగ్ అమలు

చుట్టుపట్లగల 28 గ్రామాలతో సహా

హైదరాబాద్, జనవరి 3

1966 ఫిబ్రవరి 1 వ తేదీనుండి జంటనగరాల్లోకి రేషనింగ్ అమలుకు తేబడుతుందని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నేడొక అసాధారణగెజెటు ప్రచురణ కావించింది.

జంటనగరాలతోపాటు పరిసరాల్లోని 28 గ్రామాలు, కుగ్రామాలు కూడా ఈరేషనింగ్ విధానంక్రిందికి రాగలవు. జనవరి ఆఖరుకు రేషనింగ్ కార్డుల పంపిణీ పూర్తికావలసివున్నట్లు మునుపు ప్రకటించబడినప్పటికీ రేషనింగ్ ఒక నెల వాయిదావేయడంవల్ల కార్డుల పంపిణీ పని కూడా తీరుబడిగా ఇరువు వారని ప్రజలు భావిస్తున్నారు.

హైదరాబాద్ కార్పొరేషన్ అధీన ప్రాంతంలోకాక ఉదిగున 28 గ్రామాలలో కూడా రేషనింగ్ ఉంటుంది.

మల్కాజిగిరి (చుట్టుపట్లగల మిర్జాలగూడా, తుకారాంపేట, ఉప్పరగూడా, దొంగల కాలవ, మౌలాలి, సఫిల్‌గూడా, నీరెడిమెట్ల, రామకృష్ణాపూర్‌లతో సహా), బాల్‌పేట, అమ్ముగూడా, యాప్రాల్, కాప్రూర్, అల్వాల్, (చుట్టుపట్లగల కొత్తజిన్నా, వెంకటాపూర్, దొడ్డి, ఖానాపేగూడా, కావ్‌లీకాక్స్, లోతుకుంటలతో సహా), మచ్చబొల్లారం, తురకపల్లి, ఫర్జుండ్‌గూడా బోయనపల్లి, సీతారాంపూర్, హస్సన్‌పేట, అక్బర్ బాగ్‌బారు, ఫెరోజ్‌గూడా కాలాలనగర్, మూసాపేట, కూకట్‌పల్లి, భవానీనగర్, దర్గా హుసేన్‌షావలి, బడావల్, అత్తాపూర్, ప్రగతినగర్, హైదర్‌గూడా, బండ్లగూడా, మంపాపేట, లింగోజిగూడా, సరూర్‌నగర్, రామంతాపూర్,

---

చైనాతో దహోమీ తెగతెంపులు

కొటొనూ (దహోమీ), జన 3

కమ్యూనిస్టు చైనాతో ఈరోజు దహోమీప్రభుత్వం దౌత్యసంబంధాలు తెగతెంపులు చేసుకున్నది- దౌత్య సిబ్బంది మూడు నాలుగు రోజుల్లో నగరంనుండి వెళ్ళాల్సి ఉంటుంది- మామూలు పైనాపౌరులు ఉండవచ్చునట.

రెండువిమానాలుఢీకొని 34 మంది మృతి

జకార్తా, జనవరి 3

ఇండోనీషియాఎయిర్‌వేస్ 'గరుడ' విమానాలురెండు దక్షిణసుమత్రాపై వరస్పరం ఢీకొనగా అందులో గల 34 మంది చనిపోయారు. ఈ విమానాల ప్రమాదం గత శనివారం జరిగింది. ఒకొక్క విమానంలో 18 మంది ప్రయాణీకులు వలుగురు పైమానిక సిబ్బంది వున్నారు. రెండు విమానాలలో ఉన్న వారంతా ఇండోనీషియన్లే. యిరెండూ జకార్తానుండి పాలెంబాంగ్‌కు వెళ్లుతుండగా ఇవి ఇయలుదేరిన నాల్గు నిముషాలలో ఈదుర్ఘటనకు జరిగింది. ఒక విమానం మరో విమానముపైన్నా యెత్తు యెగిరి ముందు వెళ్ళదలవగా అకస్మాత్తుగా వచ్చిన తుఫానుగాలివల్ల ఇవి ఒకే ఎత్తులోనికి వచ్చి ఒకదానికొకటి తగిలినవి. ఇందులో నొక విమానం గాలిలోనే పేలిపోయింది.--

---

రాష్ట్రాలకు శాస్త్రాలికగవర్నర్‌గా శ్రీచంద్రారెడ్డి పదవీస్వీకారం

మద్రాసు, జనవరి, 3

మద్రాసు గవర్నరు శ్రీజయచామరాజ ఒడయరు ఆరువారాల సెలవుపై వెళ్ళినందున శాస్త్రాలిక గవర్నరుగా మద్రాసు ప్రధాన న్యాయమూర్తి శ్రీ పి. చంద్రారెడ్డి నేడు పదవీస్వీకారం చేశారు- శాస్త్రాలిక చీఫ్ జస్టిస్ శ్రీ ఎం- అనంతనారాయణన్ ప్రమాణం స్వీకరింపజేశారు- ....

సీటులో పనిచేయడానికి ఉపయోగపడే ట్రాక్టరు

లండన్, జనవరి 3

సీటులోనూ, చిత్తడి భూములలోను కర్షకులు పనిచేయడానికి ఉపయోగపడే ట్రాక్టరు బ్రిటనులో తయారయినది- పదితీరారలో పూడిక తవంకం పునాదుల నిర్మాణంవంటి పనులకు బాగా ఉపయోగపడుతుంది- పనికి అవసరమయ్యే పరికరాలన్నీ ట్రాక్టరుకే అమర్చి ఉంటవి.

అయితే యీ ట్రాక్టరుకు చక్రాలుండవు- పడవమీద ఉక్కు చక్రానికి అమర్చి వుంటోంది ట్రాక్టరు- ---

---

జనవరి 1న రెండు అగ్ని ప్రమాదాలు

నలుగురిమృతి, 4 వేల విలువ చేసే పరిధాన్యం నష్టం

హైదరాబాదు, జనవరి 3

విశాఖపట్నం జిల్లాగరివింది గ్రామములో జనవరి 1వ తేదీన ఒక ప్రమాదం సంభవించి ఒక కుటుంబములోని ముగ్గురువ్యక్తులు చనిపోయారు.

ఆ గ్రామంలో ఒక స్త్రీ తన గుడిసెలో తలిశాచుకొనేందుకు కుంపటి అంటించగా మొదటి ద్వారము పరకు మంటలు వ్యాపించాయి. అక్కడేవో పేలుడు పదార్థాలున్నందున అవి పేలాయి రాళ్ళుపడుగొట్టాటికి ఆ పేలుడు పదార్థాలు వాడారు. ఆ పేలుడువల్ల ఆగుడిసెలోని ముగ్గురు చనిపోయారు.

తూర్పుగోదావరి జిల్లా పిఠాపురంలో గ్రామంలో జనవరి 1వ మరో అగ్ని ప్రమాదం సంభవించింది. అందులో 40 వేల విలువచేసే పరిధాన్యం దగ్ధమైంది. ఆరేళ్ళ పిల్ల కూడా కాలిపోయింది ఈప్రమాదంలో 40 గుడిసెలు కాలిపోయాయి.

యూనివర్సిటీ చట్టాల సవరణపైఉన్నతస్థాయి చర్చలు

మార్పులేమైన ఉండేట్లయితే మరో సవరణబిల్లు తెస్తారట

హైదరాబాదు, జనవరి 3

ఇటీవలగా శాసనసభ్యులకు గురైన ఆంధ్రప్రదేశ్ యూనివర్సిటీల చట్టాల సవరణబిల్లుల్నిగురించి కేంద్ర విద్యామంత్రిత్వశాఖ ప్రతినిధులు, యూనివర్సిటీగాంట్ల కమీషన్ ప్రతినిధులు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వముతో నేడు చర్చలు జరిపారు.

ముఖ్యమంత్రి శ్రీ కె. బ్రహ్మానంద రెడ్డిని ఈ సాయంత్రం ఆయన ఇంటివద్ద కూడా కలిసి కేంద్ర విద్యాశాఖ ఆదనపు కార్యదర్శి శ్రీ జి-కె-తుండి రామని, యు-జి-సి- కార్యదర్శి ఉపకార్యదర్శి అగు డా. కె-ఎల్-జోషి, ఆర్-కె-ఛాబ్రాలు యూనివర్సిటీ బిల్లుంపైమాట్లాడారు-

వారి అభిప్రాయాలపై ప్రభుత్వం తప్పక సముచిత పరిశీలన జరుపగలదని ముఖ్యమంత్రి ఈ రాత్రి విలేఖరులతో అన్నారు-

నేటిమధ్యాహ్నం సచివాలయంలో రాష్ట్ర విద్యామంత్రి గదిలో జరిగిన చర్చలకు రాష్ట్రవిద్యా శాఖాధికారులు, ఉన్నతవిద్యాశాఖ డైరెక్టర్ కూడా హాజరైనారు- యూనివర్సిటీలకు ప్రభుత్వం అదేవిధమైనదానాలకు విషయపైన వైస్ ఛాన్సలర్ పదవీ కాల పరిమితి పైన ముఖ్యంగా చర్చలుజరిగినట్లు తెలుస్తున్నది- యూనివర్సిటీచట్టాల్లో తేలిన సవరణలు కేవలం ప్రభుత్వాదేశాల మేరకే జరిగినవనీ, వైస్ ఛాన్సలర్ల పదవీకాలం మూడేళ్ళేఉన్నయూనివర్సిటీలు దేశంలో ఇంకా చాలా ఉన్నాయనీ ప్రభుత్వ ప్రతినిధులు తెలిపారట.

ఏమైనా సవరణబిల్లులను గవర్నర్ ఆమోదానికి పంపకుండా ఆపడం జరుగదనీ ఒకవేళ ఏమైనా ఈచర్చలవలితంగా తీసుకొనే నిర్ణయాలుంటే వాటికై మరోసవరణబిల్లు తేలడవన్నదనీ భావించబడుతున్నది- +....

జనవరి 1న రెండు అగ్ని ప్రమాదాలు

నలుగురిమృతి, 4 వేల విలువ చేసే పరిధాన్యం నష్టం

హైదరాబాదు, జనవరి 3

విశాఖపట్నం జిల్లాగరివింది గ్రామములో జనవరి 1వ తేదీన ఒక ప్రమాదం సంభవించి ఒక కుటుంబములోని ముగ్గురువ్యక్తులు చనిపోయారు.

ఆ గ్రామంలో ఒక స్త్రీ తన గుడిసెలో తలిశాచుకొనేందుకు కుంపటి అంటించగా మొదటి ద్వారము పరకు మంటలు వ్యాపించాయి. అక్కడేవో పేలుడు పదార్థాలున్నందున అవి పేలాయి రాళ్ళుపడుగొట్ట

సవరణ

27-12-65 తేది పత్రిక 4 వ పేజీలో ప్రచురించిన ఆంధ్రప్రదేశ్ సంక్షేమనిధి రాఫిల్ ఫలితములను దీనిని ప్రకారం సవరించుకోగలరు.

అరవ బహుమతి:

టికెట్ నెం: 267927 గా వున్న దానిని 267697 గా చదువుకోగలరు.

32 వ సంయుక్త వారం



ఆటలు: 2-00, 6-00, 9-45.

సాదియా లిబర్టీ విజయ

కొరంగాబాద్ వాండేడ్ హన్మకొండ

మువీస్ (ప్రైవేట్ లిమిటెడ్) రిలీజ్

నేటినుండి గురువారం వరకు

ప్రతిరోజు ఉ॥ 11-30 కు

ప్రత్యేక ఆటలు:

బంగారు తిమ్మరాజు

తా: శాంతారావు, రాజనాల, అమరాధ, వాణిశ్రీ, బాలకృష్ణ.

కమల్ - బాదర్‌ఘాట్, హైదరాబాద్

నేడే చూడండి:

దీపక్ సెలెక్టు

హైదరాబాద్ లాల్లాగూడ

ఆటలు: 2-30, 6-00, 9-30

తా: ఎన్. టి. రామారావు, దేవిక, శాంతారావు, రంగారావు.

పొట్టి మనుషులకు కానుక

హాంబర్గు, జనవరి 8

జర్మనీలో అసంఖ్యాకంగావున్న అందమైన పూలతోటల్లో పొట్టి మనుషులు పనిచేస్తూ వుంటారు. వాలుగున్నర అడుగుల ఎత్తు మించకుండా వుండే వీరు తోటల్లో ఆడుకొంటూ పాడుకొంటూ, చూపరుల దృష్టిని ఆకర్షిస్తూ వుంటారు. పూలతోటలకు సంబంధించినంతవరకూ యితను చాలా ముఖ్యమైనవ్యక్తి గనుక, జర్మన్ కళాకారులు వెరామోర్ మెల్లర్ యీయన బొమ్మనొకదానిని మట్టిలో మలిచారు. ఎంతో అందంగావుంది. దీన్ని ఒక తోటలోనే ఏర్పాటుచేశారు. అతోటలో పనిచేసేవారు కూడా యీ బొమ్మనుచూసి ఎగిరిగంతేస్తున్నారు.

(యు. పి. ఎస్.)

క్యూబాకు చైనా సరఫరాచేసేబియ్యంలో కోత

వియత్‌నామ్‌కు సరఫరా చేయవలసిన కారణంగా

హవానా, జనవరి 8

వియత్‌నామ్‌కు సరఫరా చేయవలసిన కారణంగాను ఇతర వాణిజ్య ఇబ్బందులవల్ల క్యూబాకు పాలీ సరఫరాచేసే బియ్యంలో చైనా సగం తగ్గించింది

క్యూబా విప్లవ 7వ వార్షికోత్సవ పరేడ్ తర్వాత డాక్టర్ కాస్ట్రో ఈ సమాచారాన్ని తెల్పుతూ 1964లో చేసుకున్న చైనా-క్యూబా సరుకుల ఇచ్చిపుచ్చుకునే ఒప్పందంపై కొన్ని అపార్థాలు బయలుదేరాయన్నారు.

ఈతరవ చైనాలో చెరకుపంట బాగా పండటవల్ల క్యూబా సాలీనా సరఫరాచేసే 8లక్షల పంచదారను తాను పూర్తిగా తెప్పించుకొనలేక పోవచ్చునని చైనాప్రభుత్వం తెలిపింది. చైనాప్రభుత్వం వైపెచ్చు క్యూబాకు చేసే బియ్యం సరఫరాలో ఈయేడు 50శాతం తగ్గించుతున్నది.

చాంద్ర విశ్వావసు సం॥
పుష్య శుద్ధ ద్వాదశి
రా 6-59 కృత్తిక ఉ 11-28
రాత్ర 2-36 మొ: 4-7 వరకు
(శాలివాహనశకము:1-10-1887)
4-1-1966 మంగళవారము

గోలకొండపత్రిక

ఫోన్ నెం. 35280

4 జనవరి 1966 మంగళవారం

దేశీయ వైద్యము-పరిశోధన

—(o)—

బొంబాయి నగరములో జరిగిన భారత వైద్య విద్యా మహాసభ ఆరవ సమావేశమును ప్రారంభించుచు కేంద్ర విద్యామంత్రి శ్రీ యం. సి. చాగ్లా తమ ఉపన్యాసములో కొన్ని మంచి సూచనలు గావించినారు. వైద్య విద్యకు సంబంధించిన పరిశోధనా కృషిలో వివిధ విశ్వవిద్యాలయాల మధ్య సన్నిహిత సహకారము అవసరమనియు, పోస్టుగ్రాడ్యుయేటు స్థాయిలో వైద్య విద్యను యితోధికముగా ప్రోత్సహించవలసిన అవశ్యకత కలదనియు శ్రీ చాగ్లా చేసిన సూచన వైద్యశాఖ డైరెక్టరేట్లతో పాటు విశ్వవిద్యాలయాలు ప్రత్యేకముగా గమనించవలసి యుండును. దేశీయ వైద్య విధానమును యెక్కువగా ప్రోత్సహించవలెననియు, అందులో పరిశోధనకు తగిన అవకాశము కల్పించవలెననియు శ్రీ చాగ్లా చేసిన సూచన మిక్కిలి విలువ గలది. ఈ విషయమై మేము యింతకు పూర్వము అనేక పర్యాయములు సంపాదకీయముగా ఉద్ఘాటించియున్నాము.

మన దేశము బీద దేశము. అత్యధిక సంఖ్యాకులైన ప్రజలకు విలువ అల్పోపతి చికిత్సను పొందుటకు తగిన ఆర్థిక స్థితి లేదనుసత్యము సుప్రసిద్ధమైనది. అల్పోపతి వైద్యశాలలు గూడ మన గ్రామీణ ప్రజానీకానికి అందుబాటులో లేవు. అందుచేత దేశములోని అత్యధిక సంఖ్యాకులైన ప్రజలు సకాలములో సరియైన చికిత్సను పొందలేక పోవుచున్నారు. కావున అందరికి అందుబాటులో నుండునట్లు మన వైద్య వ్యవస్థ రూపొందించవలసి యుండును. ఇందుకొరకు దేశీయ వైద్య విధానవ్యాప్తి అత్యంత ప్రయోజనకారి. రోగ నిదానము, చికిత్స ప్రజలందరికి సకాలములో సక్రమముగా లభించవలెనన్నచో, జీర్ణించిపోయిన మన దేశీయ వైద్య విధానమును పునః ప్రోత్సహించవలసి యుండును. ఈ విషయమై శ్రీ చాగ్లా తమ ప్రసంగములో ఉద్ఘాటించుట గమనించదగిన విశేషము.

ఈనాటికిని అల్పోపతి వైద్య విధానములో రోగనిదానము లోపభూయిష్ఠమై యున్నదని చెప్పక తప్పదు. అల్పోపతి ఔషధాలు మన దేశ ప్రజలు కొని ఉపయోగించగలవిగా లేవు. దేశీయ ఔషధాల తయారీని ప్రోత్సహించుటకు ప్రభుత్వము తగిన చర్యలను తీసికొనవలసి యుండును. నిరక్షరాస్యులైన వైద్యుల చేతులలో మన ఆయుర్వేదము చిక్కి శల్యావశిష్టమైనది. దానికి తిరిగి పునరుజ్జీవనము కలిగించవలెనన్నచో ఒక నిర్ణీత పథకము ప్రకారము ఆయుర్వేద వైద్యమును వ్యాప్తి చేయవలసి యుండును. సిలోన్ వంటి దేశాలు యీ విధానమును అభివృద్ధి చేయుచుండగా భారతదేశమునకు ఆ కార్యము కష్టసాధ్యము కాదని ఘంటాపథముగా చెప్పవచ్చును.

ఆయుర్వేద వైద్య రంగములో పరిశోధన అనేక శతాబ్దాల నుండి స్తంభించి పోయినది. కావున తిరిగి దానిని పునరుద్ధరించి, ఆయుర్వేద వైద్య విద్యను బోధించు సంస్థలను, అందులో పరిశోధనను ప్రోత్సహించు సంస్థలను తగిన సంఖ్యలో స్థాపించవలసి యుండును; ఆయుర్వేద ఔషధాలను సిద్ధముచేయు కర్మాగారాలను స్థాపించి, ప్రోత్సహించవలసి యుండును; ఆయుర్వేద వైద్యశాలలను గ్రామీణ ప్రాంతాలలో నెలకొల్పి వానిని ప్రజలకు ఉపయోగపడునట్లుగా రూపొందించవలసి యుండును. ఆధునిక వైద్య విధానములో ఆయుర్వేదమునకు తగిన స్థానమును కల్పించుటకొరకు కావలసిన పథకాలను రూపొందించి, వానిని సక్రమముగా అమలు చేయవలసి యుండును. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వైద్య శాఖలు యీ విషయమై తగు శ్రద్ధను తీసికొనవలసి యుండును.

జాతీయ రక్షణ కథావస్తువుగా నాటికారచన

పోటీలు నిర్వహించదలచినట్లు

తెలుగు రచయితల సంఘ

ప్రకటన

సికింద్రాబాద్, జనవరి 8

జాతీయ రక్షణ కథావస్తువుగాగల నాటికారచనా పోటీలను నిర్వహించుటకు తెలుగు రచయితల సంఘం నిర్ణయించింది.

ఒక్క గంటకాలపు ప్రదర్శనకు తగినట్లుగా రచన ఉండాలి శ్రీ పాత్రకు ఒక్కటే ఉండాలి. పోటీలో పాల్గొనదలచిన రచయితలు తమ రచనలను పంపవలసి మాసాంతంలోగానే నూపాలి. ఉత్తమ నాటికకు బంగారు పతకాలు రూపములో బహూకరింపబడతాయి. తెలుగురచయిత లందరూ పోటీలో పాల్గొనవచ్చును.

పోటీకి పంపే రచనలను శ్రీ పోతుకూచి సాంబశివరావు, కార్యదర్శి అఖిల భారత తెలుగు రచయితల సంఘం 208 న్యూలోయిగూడా, సికింద్రాబాద్-3 అనే చిరునామాకు పంపాలి.

విశాఖలో ఐదవ ఉక్కు కర్మాగారం

భారత ప్రధాని హామీనిచ్చినట్లు కేంద్ర ఉక్కు-గనుల మంత్రి శ్రీ సంజీవరెడ్డి ప్రకటన

హైదరాబాద్, జన 8

దేశం పురోగమించాలంటే, ఉక్కు కార్మాగారం ఏర్పరచే విషయంలోనే ఎదురుచూడక, దీని ఏర్పాటు తర్వాత కూడా ఆరడజను కర్మాగారాలు వరుసగా ఒకదాని తర్వాత ఒకటి ఏర్పరచుటకు వీలుగా పథకాన్ని రూపొందించుకొనుట అవసరమని ఉక్కు గనుల మంత్రి శ్రీ సంజీవరెడ్డి నేడిచట చెప్పారు.

కాల్గవ ప్రదేశాలలో ఉక్కు కర్మాగార నిర్మాణం జరుగకపోతే దీని దుష్పరిణామాలు బాధ, అరవ ప్రాంతాలలో కూడా కలిపిస్తాయని కేంద్ర మంత్రి చెప్పారు. దేశ పారిశ్రామికాభివృద్ధికి ఉక్కు ఉత్పత్తి ఎంతో అవసరం. అది జరుగకపోతే దాని దుష్ఫలితానికి దేశం చింతించవలసి వుంటుందన్నారు.

5వ ఉక్కు కర్మాగారం ఆంధ్రకు వస్తుందాఅని పత్రికా ప్రతినిధులు ప్రశ్నించగా, వస్తుందనే ప్రధాని హామీ యిచ్చారని చెప్పారు. ఈ కర్మాగారం విషయమై లోగడ చర్చలు జరిగాయనీ, జనవరి 18-20 తేదీల మధ్య కాలంలో కామూ-ఆర్థిక మంత్రిత్వశాఖ సంయుక్తతో ఈ విషయాన్ని చర్చించవలసి ఉంది. కాని ఇంతలోనే శ్రీ కృష్ణమాచారి పదవీ విరమణ చేయటం చేత ఈ చర్చలు వాయిదా పడుతాయని అన్నారు.

పైలదిల్లా ముడి ఇనుము నిధులను పరిస్తావించి, ఈ నిధుల స్థావరాలను కనిపెట్టుటకు విచారణ జరుగుతున్నదనీ, ఇచ్చట దొరికే ఖనిజంలో మూరింట 60-65 వంతులు ఇనుమున్నదనీ, ఇది శ్రేష్ఠమైనదని రష్యా ఇంజనీర్లు పొగడాలని శ్రీ సంజీవరెడ్డి చెప్పారు.

రాష్ట్రంలోని అగ్నిగుండాల ప్రాంతంలో రాగి ఉన్న మాట నిజమేనని, నిధుల అంచనా వేయుటకు యత్నాలు జరుగుతున్నాయని కూడా వీరు చెప్పారు.

ఖనపర్తి బస్సు ప్రమాదానికి రోడ్డు రవాణా సంస్థ అధ్యక్షుని సంతాప ప్రకటన

హైదరాబాద్, జన 8

కర్నూలుజిల్లా ఖనపర్తి రూట్ మీద జరిగిన బస్సు ప్రమాదానికి, రోడ్డు రవాణా సంస్థ అధ్యక్షులు శ్రీ వి. రాజు తమ సంతాపాన్ని వ్యక్తం చేశారు.

గూడ్సు లైలును డీకొన్నరవాణా సంస్థ బస్సు ప్రయాణికులు మరణించిన విషయం పాఠకులకు తెలుసు.

గాయపడిన వారికి చికిత్సా ఏర్పాట్లు, ఆర్థిక సహాయం చేసే విషయాలను పరిశీలించుటకు అధ్యక్షులు అడిషనల్ చీఫ్ ఎక్జిక్యూటివ్ ఆఫీసరును ప్రమాదం జరిగిన చోటుకు పంపారు.

భీముని పట్నం బాలూకాలో సహకార వ్యవసాయ క్షేత్రాలు

సహకార మంత్రికి

శాసనసభ్యులు శ్రీ అప్పన్నదొర

విజ్ఞప్తి

హైదరాబాద్, జనవరి 8

భీముని పట్నము తాలూకాలోని పోతవిపత్తి గ్రామములోని 200 ఎకరాల బంజరు భూమిని సహకార క్షేత్రముగా మార్చాలని రాష్ట్ర సహకార మంత్రికి ఒక విజ్ఞప్తిని శాసన సభ్యులు శ్రీ అప్పన్నదొర సమర్పించారు.

భీముని పట్నం తాలూకాలోని దింకాడ గ్రామములోకూడా 150ఎకరాల భూమిలో సహకార వ్యవసాయ క్షేత్రాన్ని ఏర్పాటు చేయాలనికూడా సూచించారు.

మంత్రి వీరి విజ్ఞాపనను సానుభూతముగావిని, చేయదగినంతా చేస్తామని చెప్పారు.

ఏనుగుల సరదాలు

హాంబర్గు, జనవరి 8

హాంబర్గులో ఉండే అందమైన 'జూలాజికల్ గార్డెన్స్'లో ఉండే చల్లని మంచు, ఇక్కడి ప్రజలకు, పేదలకులకు ఎంతో ఉల్లాసకరమైన జీవితాన్ని ప్రసాదిస్తున్నది. ఇండియానుంచి, ఆఫ్రికా నుంచి వచ్చిన ఏనుగులు కొన్ని ఇక్కడ ప్రతిరోజూ కలిపిస్తాయి. 'జూ డైరెక్టరు'కూడ వీటితో ఆడుకొంటారట. మొత్తము ప్రదర్శనాయము'లో యీ ఏనుగులు ఎంతో సరదాగా ఉంటాయట. (యు.పి.ఎస్.)

డా॥ పాల్‌కు శ్రీనివాస రామానుజం పతకము

చండిగర్, జనవరి 8

శాస్త్రీయ రంగములో జరిపిన కృషిని పురస్కరించుకొని భారత వ్యవసాయ పరిశోధనా సంస్థ డైరెక్టర్ జనరల్ డా॥ బి. పి. పాల్‌కు ఈ సంవత్సరపు శ్రీనివాస రామానుజము పతకము బహూకరించబడింది.

వారధి

హోనోవర్, జనవరి 8

పశ్చిమజర్మనీలో ఆస్టెన్, కాన్సెకు అనే రెండు గ్రామాల మధ్యన వుండే కాలువ మీద ప్రజలను దాటించటానికి సంవత్సరాల తరబడి ఒక నావవుండేది. ఇప్పటికీ అవావ వున్నప్పటికీ, యీ అధ్యాయం త్వరలోనే ముగుస్తున్నది. దీని స్థానంలో 54 అడుగుల వెడల్పు గలిగిన వంతెన నొకదానిని ఏర్పాటు చేస్తున్నారు. ఫ్రాన్స్‌లో రోచ్‌ఫర్టు వద్ద ఇలాంటి వంతెన ఒకటి ఛాలా సంవత్సరాలుగా వుంటున్నది. ఈకొత్త వంతెన మాత్రము 1968 నాటికగాను తయారుకాదు.

ఇంతకాలముగా నావ జ్యారకలుగుతున్న అసౌకర్యాలను మునుముందు ఎవరూ ఎదుర్కొనవలసిన అవసరంలేదు. (యు.పి.ఎస్.)

అవరిల్ హారిమన్

న్యూఢిల్లీ, జనవరి 8

పెనెడెటి జాన్సన్ ప్రత్యేక దూత అవరిల్ హారిమన్ నేటి ఉదయము ఇక్కడి నుండి పెషావర్‌కు వెళ్ళారు.

+

చిలిలో రాగిధర హెచ్చింపు

శాంటియాగో, జనవరి 8

చిలీప్రభుత్వ లంబాశాఖ నేటినుండి రాగిధరను పౌండు ఒక్కంటికి 42 సెంట్లు పెంచనున్నది. ఇప్పుడు రాగిధర లాంగ్‌టన్ ఒక్కంటికి 336 స్టెర్లింగ్‌లు కాగలదు. ఇంతకు క్రితం 304 స్టెర్లింగ్‌లు ఉండెను.

కరీంనగర్ జిల్లా లోకల్ బైరిఅధారిటి

కరీంనగరం, జనవరి 8

దీనంబరు 26వ తేదీన కరీంనగరం జిల్లా లోకల్ బైరి అధారిటి గ్రామ నిర్ణాయక కమిటీ శ్రీ వి. వెంకట రామారావు అధ్యక్షతన సమావేశమైనది. ఇదివరకే సంవత్సరము కొని న పుస్తకములు కలుపుకొని మొత్తం 18 వేల రూపాయల విలువగల గ్రంథములు వివిధ భాషలలో ఖరీదుచేయబడుచున్నవి. ఇవికాకను సూతనముగా గంభీరావుపేటలో స్థాపించబడు గ్రంథాలయమునకు ఒకటెయ్యి రూపాయల గ్రంథములుకొనబడును. పేరుగా ప్రచురణకర్తలద్వారనే సాధ్యమైనంత వరకు పుస్తకములు తెప్పించుటనుంచి దని నిర్ణయము గైకొనబడెను.

రంగస్థలం మీద వీరనారీమణులు

లక్షలాది జర్మన్ నటీనటుల కళాభిరుచి

డార్ట్‌మండ్, జనవరి 8

లక్షలాదిమంది జర్మన్ గృహిణులు పిల్లలుబాలా కాలం తరువాత మళ్ళీ హాయిగా నున్నందు నిరంతరగలుగుతారు. ఎవరికయినా వినోద ప్రదర్శనలు చూచినప్పుడు మంచిని పడుతుందంటారు. త్వరలో పశ్చిమ జర్మనీ అంతటా భారీ యెత్తున వినోద ప్రదర్శనలను యేర్పాటు చేస్తున్నారు.

మారిబాబాన్, నీకిలియన్, హాన్స్ జర్జన్ జామ్‌లర్ ప్రభృతులంతా ఇంత కాలముగా కేవలం పరదాలలోనుండి వినోద ప్రదర్శనలిచ్చినవారు,మున్ముందు వృత్తిరీత్యా, యీ రంగంలోకి దిగుతున్నారు.

జర్మనీలో సుందరాంగుల సంఖ్య అంత యెక్కువగాలేదని ప్రతీతి. అది యీ దేశానికి తప్పకుండా కొరతే. ఉన్న ఏ కొద్దిమందో సరిగ్గావుండరు. కొందరు విపులు ప్రేమికులయితే, మరి కొందరు ప్రేమను కుపులం చేయటానికి కారకులవుతారు. 'ఇలాంటి అస్తవ్యస్తపు వాతావరణం నడుమన యీ కొత్త వినోదకార్యక్రమాలు, నాటకాలు బాగా వృద్ధిలోకి రావటానికి అవకాశాలెక్కువగా వున్నాయి.

మంచు మొరియలలో హుషారుగా జారిపోవటం, మంచి నీటిసరస్సులలో పడవల అంచులమీద తేలిపోవటం మొదలయిన సరదాలున్నా, రంగస్థలము స్థానం పేరు ఒకప్పుడు కేవలము సరదాలోపం, రంగస్థలాన్ని అలంకరించిన ప్రముఖ నటీనటులు. యీవాడు రంగస్థల నటనను వృత్తిగా స్వీకరించటములో చాలామంది కళాభిమానుల అళలు కిరిగి తలలెత్తాయి. రంగస్థలం కూడా మూడు పూవులు, ఆరుకాయలుగా అభివృద్ధి చెందటానికి యిది బహుసులువైన మార్గం-

వీరంతా, ఇలా రంగస్థలానికే తమ జీవితాన్ని అంకితం చేయటానికి ఎన్నో కారణాలున్నాయి ఆర్థిక అవసరాలు ఎలాగూ ఒక కారణం కావచ్చు. కాని, అంతకు మించిన కళాభిరుచి వుండటం చూపరులను ముగ్ధులను చేస్తుంది. అభిరుచి ఫలితంగా రంగస్థలంమీద మగవారితోపాటు అసంఖ్యాకమయిన వీరనారీమణులు కానవస్తున్నారు,

(యు. పి. ఎస్-)

స్టేట్ లైబ్రరీల సమావేశం

హైదరాబాదు, జన 8

డిసెంబర్ 29 వ తేదీన రాష్ట్ర కేంద్ర గ్రంథాలయములో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి శ్రీబలరామి రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశములో కరీంనగరం లోకల్ లైబ్రరీ అధారిటీ చైర్మన్ శ్రీ వి. వెంకటరామారావు చర్చలలో పాల్గొని ప్రసంగిస్తూ గ్రంథాలయాలకు ప్రత్యేక డైరెక్టరు నియమించవలసినదని, ఈ అత్యయిక పరిస్థితిలోనే లోకల్ లైబ్రరీ అధారిటీ చైర్మనులు, కార్యదర్శులతో కూడిన సెమినారు జరుపుట ఎంతేని అవసరమనియు, ఏ వాడో జరుపవలసిన సెమినారు అత్యయిక పరిస్థితి పాఠంతో అవలంబించదగియు, లైబ్రరీ సెస్సు నిధానాములతోపాటు లైబ్రేరియన్ నిధానమును అవసరమనియు, చైర్మనులకు ప్రతినెలకు కొంత గౌరవభృతి ఇచ్చుట ఎంతేని అవసరమనియు, ఇచ్చినపుడే లోకల్ లైబ్రరీ అధారిటీలు ముందుకు సాగుటకవకాశము కలుగుననియు అన్నారు. శ్రీ కోదాటి నారాయణరావు శ్రీ సుబ్బారెడ్డి, శ్రీ హీరాలాల్ మోరియా ప్రభృతులు కూడా చర్చలలో పాల్గొన్నారు, యల్. యల్. ఏ సిబ్బంది వేతనముల గూర్చి పలువురు సూచనలిచ్చారు.

రాష్ట్ర సైక్లింగ్ ఛాంపియన్‌షిప్ పోటీలు

జనవరి 21,22,23 తేదీలలో

హైదరాబాద్, జనవరి 8

రాష్ట్ర ఛాంపియన్‌షిప్, రాష్ట్ర రోడ్డు రేస్ సైకిల్ ఛాంపియన్‌షిప్ పోటీలు జనవరి 21,22 23 తేదీలలో జరుగుతాయి. పోటీల్లో పాల్గొనదలచినవారు జనవరి 6వ తేదీలోపల దరఖాస్తులు పంపాలి.

దరఖాస్తుఫారాలను, శ్రీ కె. రామస్వామి, గౌరవ కార్యదర్శి, రాష్ట్ర సైక్లింగు అసోసియేషన్ 18-6-598 బాదర్‌ఘాట్‌కు వ్రాసి తెప్పించుకొనవచ్చును.

ఈపోటీలో పాల్గొన్న జిల్లాలను ఎన్నుకొని జెంగుళూరులో ఫిబ్రవరిలో జరుగనున్న జాతీయ సైక్లింగు ఛాంపియన్‌షిప్ పోటీలకు పంపుతారు

--

అంతర్జాతీయసాగు మురుగునీటి పథకాల ప్రతినిధివర్గం

హైదరాబాదు, జనవరి 8

రాష్ట్రంలో ఏర్పడుతున్న అరవ అంతర్జాతీయ సాగు, మురుగుపథకాల సంస్థ ప్రతినిధివర్గం విజయవాడనుండి జనవరి22వ తేదీనగరానికిరానున్నది.

ప్రధాని ప్రభృతుల తాష్కెంట్ ప్రయాణం

విమానాశ్రయంలో క్యాబినెట్ మంత్రులు, సైనిక దళాల అధిపతులచే వీడ్కోలు

న్యూఢిల్లీ, జనవరి 3

పాకిస్తాన్ అధ్యక్షులు అయూబ్‌ఖాన్‌తో కాముజరిపే సంప్రతి-పులవల్ల ఉభయ దేశాల సంబంధాల కాగు పరచడానికి మార్గముఏర్పడినాలభించవచ్చన్న ఆశతో ప్రధాని లాల్‌బహాదుర్ శాస్త్రి నేడు తాష్కెంట్‌కుబయల్దేరి వెళ్ళారు.

"ఈ సమావేశంవల్ల మంచే కలుగగలదని ఆశిద్దాం" అని ప్రధాని అన్నారు. భారతదేశ ప్రజల శుభాకాంక్షలనే బలంతోనే కాముతో ప్రయాణానికి సమకట్టామన్నారు. పాలం విమానాశ్రయములో అశేష ప్రజా సమూహం కేంద్ర మంత్రులు మూడు సైనిక విభాగాల అధిపతులు పార్లమెంటు సభ్యులు ప్రధానిని సాగనంపారు. ప్రధాని వెంట విదేశ వ్యవహారాల మంత్రి స్వర్ణసింగ్ రక్షణ మంత్రి వై. బి. చ్యవన్ ఉన్నత అధికారులు బృందం వెళ్ళారు. వీరి విమానం ఉదయం 9-50 నిముషాలకు తాష్కెంట్‌కు బయలుదేరింది.

విమానాశ్రయంవద్ద పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ తాష్కెంట్ సమావేశం మనకు పెద్ద పరీక్షలాంటిదన్నారు. ఈవరకే ఈ ప్రయాణాన్ని గూర్చి కాముపలుమార్లు చెప్పివున్నామని. ఉభయ దేశాల మధ్యగల సమస్యలు సున్నితమైనవని వీనిపరిష్కారానికి చిత్తశుద్ధితో గట్టికృషిచేయాల్సిన అవసరం కలదని ప్రధాని అన్నారు. ఉభయదేశాల మధ్య శాంతిసామరస్యాలకై కాము కృషిచేయగలమన్నారు స్వర్ణసింగ్ గూడా కాము ఆశాభావముతో వెళ్లుతున్నామన్నారు. తాష్కెంట్ చర్చలు శాంతిశక్తుల జయలుపరుస్తాయనడంలో సందేహము లేదన్నారు.

ప్రధానితో నూతన ఆర్థికమంత్రి సమావేశం

న్యూఢిల్లీ, జనవరి 8

కేంద్ర ప్రభుత్వ నూతన ఆర్థిక మంత్రి, శ్రీ కరీంద్ర. చౌదరి నిన్న ప్రధాని శ్రీ లాల్ బహాదుర్ శాస్త్రిని కలిశారు. ఆర్థికశాఖను, చేపట్టిన తరువాత ప్రధానిని కలువడము యిదే ప్రథమం.

ప్రధానిని కలువడానికి పూర్వము శ్రీ చౌదరి మంత్రిమండలి ఆర్థిక కమిటీ సమావేశంలో పాల్గొన్నారు. ఆర్థిక మంత్రిత్వశాఖలోని స్టేట్ మంత్రి శ్రీ పి. ఎం. పూవాబాగూడా ప్రధానిని కలిశారు.

టెలిఫోనురేట్ల పెంపుదలను గూర్చి ఇప్పుడేమీ చెప్పలేనని కేంద్ర ఉపమంత్రి

హైదరాబాదు, జనవరి 8

టెలిఫోన్, టెలెక్సు ఛార్జీల హెచ్చింపు విషయాన్ని గూర్చి ప్రస్తుతము తానేమీ చెప్పలేనని వార్తా ప్రసారశాఖ ఉపమంత్రి శ్రీభగవతి చెప్పారు.

(జనవరి 16వ తేదీనుండి హెచ్చింపు రేట్లు అమల్లోనికి వస్తాయనిపత్రికలలో వార్తలు ప్రచురితమైనాయి.

పోస్టల్ సర్వీసు ఖర్చులు బాగా పెరిగాయనీ, ఈ ఖర్చులను ఎలా భరించాలి అన్న విషయాన్ని మంత్రిత్వశాఖ ఆలోచించక తప్పటంలేదు శ్రీ భగవతి అన్నారు.

ఇతరరాష్ట్రాలతోపాటే గోవాలో సాధారణ ఎన్నికలు

మహారాష్ట్రవాదీ గోమంతక పార్టీ నాయకవర్గ సూచన

పాణజీ, జనవరి 8

మహారాష్ట్రలో గోవా విలీన సమస్యను పరిష్కరించుటకు దేశములో సాధారణ ఎన్నికలు జరిగినపుడే, గోవాలో కూడా ఎన్నికలు జరుపాలని మహారాష్ట్రవాది గోమంతక పార్టీ నాయకవర్గం కోరింది.

గోవా ముఖ్యమంత్రి దయానంద్ బాండోర్కర్ అధ్యక్షతన జరిగినరహస్య సమావేశంలో ఈ తీర్మానాన్ని అంగీకరించినట్లు తెలియవచ్చింది. ఈ సమావేశానికి గోవా శాసనసభ్య స్పీకరు, ముగ్గురు మంత్రులూ హాజరయినారు.

రాష్ట్ర సంఘ విస్తరణ సమస్యలూ ప్రభుత్వ సమస్యలు కూడా ఈసందర్భములో చర్చకు వచ్చాయి.

మేకాంగ్ డెల్టాలో భీకరసమరం

83 మంది వియత్ కాంగ్ గెరిల్లాల మృతి

సైగాన్, జనవరి 8

సారవంతమయిన మేకాంగు డెల్టాలోని వరిచేలలో నిన్న జరిగిన తీవ్ర పోరాటమందు యునైటెడ్ స్టేట్స్ ఆస్ట్రేలియా న్యూజీలాండు సైనికులు 88 మంది వియత్‌కాంగు గెరిల్లాలు చంపారు.

సైగాన్‌కు 85 మైళ్ళ దైరుతి దిశలోఉన్న హాంమ్యా రాష్ట్రంలో పండిన వరిచేలోకుకొని వెళ్లడానికి వియత్‌కాంగు గెరిల్లాలు చేస్తున్న ప్రయత్నాన్ని నిరోధించడానికి ఈ మూడు దేశాల సైనికులు దక్షిణ వియత్‌నామ్ పారాచూటర్లతోడ్పడుతున్నారు.

మహాత్మాగాంధీరోడ్డులో సూతనసబ్-పోస్టాఫీసు ప్రారంభము

వరంగల్, జనవరి 8

ఎం. జి. ఎం. పైదంశాల సూపరింటెండెంట్ డా॥ ధర్మారావు గోపాల స్వామి దేవాలయ సమీపములో మహాత్మాగాంధీ రోడ్డులో ఏర్పరచిన పోస్టాఫీసుకు ప్రారంభోత్సవము జరిపారు.

ఇది నగరంలో ఏర్పడిన 14 వ పోస్టాఫీసు.

వరంగల్ పోస్టల్ సర్కిల్ సూపరింటెండెంట్ శ్రీ సుబ్బారావు సదస్యులను ఆహ్వానించారు.

--+--

అమెరికా గ్రామసేవిక

అహమదాబాదు, జనవరి 8

గుజరాత్‌లోని లాహార్‌లో నిర్వహించబడుతున్న గ్రామసేవిక శిక్షణ కేంద్రానికి కుమారిడొమెటాలారెన్స్ అనే యువతి కూడా హాజరౌతున్నది. ఈమె అమెరికా శాంతి సంస్థలో కృషిచేస్తున్నది.

లేఖావళి

ప్రాచీన శిలా శిల్పుల చరిత్ర

ఆర్యా!

ఆంధ్రప్రదేశ్ శిలాశిల్పుల మహా సంఘ కార్యనిర్వాహక వర్గము తీసుకున్న తీర్మానాలలో ఇటీవల సమావేశమై (1) ప్రాచీన, మహా శిల్పులపేర్లు, వీరు నివసించినవారు వాళ్ళ వంశ క్రమపద్ధతి చరిత్రకేగిరించి గంధరూపంగా ప్రకటించుటకును (2) శిల్పశాస్త్ర గంధములు ఏళాకులో నున్నవి సేకరించి ఒక ప్రత్యేక శిల్పగ్రంథాలయమును తత్సంబంధ శిల్పాశ్రమంలో యేర్పాటుచేయుటకును తీర్మానించి యున్నారు. కనుక తమకు తెలిసినంతవరకు ప్రాచీన మహా శిల్పులపేర్లు, వాళ్ళక్షుప్త చరిత్ర వివిధ భాషలలో శిల్పశాస్త్ర గంధముల పేర్లు వాటి ఖరీదు అనే దొరకు చిరునామాలు వివరంగా ఈ క్రింది అడ్రసుకు తెలుపగోరుచున్నాను, తమవద్ద శిల్పశాస్త్ర గంధములు అచ్చయినవిగా వ్రాత ప్రతులుగాని, శాసనప్రత గంధములుగాని ఉన్నవారు వాటిని శిల్పగ్రంథాలయమునకు దానము చేయగోరుచున్నాను. అట్లు పంపిన ప్రతులను అత్యంత శ్రద్ధతో భాషాశాస్త్రములో పరిశోధనలేక పఠనము చేయువారికి అందుబాటులో ఉంచగలమని, వివరించుచున్నాను.

ఇట్లు

చిర్రావూరు నాగభూషణాచార్యులు

అధ్యక్షులు

ఆంధ్రప్రదేశ్ శిలాశిల్పుల మహా సంఘం

మంగళగిరి పి. ఓ. గుంటూరు జిల్లా.

కింగుజార్జి ఆస్పత్రి హౌస్ సర్జన్ల సమ్మె

విశాఖపట్నం, జనవరి 8

ఇక్కడి కింగు జార్జి ఆస్పత్రిలోని అరువదిమంది హౌస్ సర్జనులు నిన్నటి నుండి సమ్మెచేస్తున్నారు.

క్రమశిక్షణతో వ్యవహరించనందుకు ఒక నర్సును కొట్టాడన్న ఆరోపణపై హౌస్ సర్జన్ డాక్టర్ జయరామారావును సస్పెండు చేసి ఒందుకుమిగతా హౌస్ సర్జనులు ఈసమ్మెను ప్రారంభించారు.

మెకాంగ్ డెల్టాలో భీకరసమరం

83 మంది వియత్ కాంగ్ గెరిల్లాల మృతి

సైగాన్, జనవరి 8

సారవంతమయిన మెకాంగు డెల్టాలోని వరిచేలలో నిన్న జరిగిన తీవ్ర పోరాటమందు యునైటెడ్ స్టేట్స్ ఆస్ట్రేలియా న్యూజీలాండు సైనికులు 88 మంది వియత్‌కాంగు గెరిల్లాలు చంపారు.

సైగాన్‌కు 85 మైళ్ళ దైరుతి దిశలోఉన్న హాంమ్యా రాష్ట్రంలో పండిన వరిచేలోకుకొని వెళ్లడానికి వియత్‌కాంగు గెరిల్లాలు చేస్తున్న ప్రయత్నాన్ని నిరోధించడానికి ఈ మూడు దేశాల సైనికులు దక్షిణ వియత్‌నామ్ పారాచూటర్లతోడ్పడుతున్నారు.

మహాత్మాగాంధీరోడ్డులో సూతనసబ్-పోస్టాఫీసు ప్రారంభము

వరంగల్, జనవరి 8

ఎం. జి. ఎం. పైదంశాల సూపరింటెండెంట్ డా॥ ధర్మారావు గోపాల స్వామి దేవాలయ సమీపములో మహాత్మాగాంధీ రోడ్డులో ఏర్పరచిన పోస్టాఫీసుకు ప్రారంభోత్సవము జరిపారు.

ఇది నగరంలో ఏర్పడిన 14 వ పోస్టా

టెండర్ నోటీసు

వరంగల్లు లోని రీజినల్ ఇంజనీరింగు కాలేజి, కాజీపేట హాస్టలుకు ఈ దిగువ బ్రాసిన సామానులు, ఒకటిగాని లేక పూర్తిగాగాని తేది 1-2-66 నుండి 31-7-66 తారకు సరఫరా చేయుటకు సీలువేసిన టెండర్లు కోరబడు చున్నవి. సదరు టెండర్లు తేది 17-1-66 సాయంత్రం 3 గంటల లోపుగా అందజేయవలయును. వివరములు హాస్టలు ఆఫీసునుండి తెలుసుకొనవచ్చును. టెండర్లు పోతరయిన టెండరుదార్ల లేక వారి ప్రతినిధుల సమక్షములో 17-1-66 సాయంత్రం 4 గంటలకు తెరువబడును.

1. వంటచెరకు
2. బొగ్గులు
3. పాలు
4. నెయ్యి
5. పప్పులు, మిర్చి, చింతపండు, పోపుసామానులు వగైరా.
6. మాంసము
7. కోడిమాంసము.
8. చేపలు.
9. కోడిగుడ్లు
10. కూరగాయలు
11. దుంపకూరగాయలు, కొబ్బరికాయలు వగైరా
12. ఇంగ్లీషు కూరగాయలు
18. కాఫీ పొడి

టెండర్ ఫారము షెడ్యూళ్ళు (ఒకరివి మరొకరు మార్చుకొనగూడదు) ఒక్కొక్కటి రూ. 1-50 పైసలు చెల్లించి హాస్టలు ఆఫీసునుండి 6-1-66 నుండి 16-1-66 (ఉదయం 10-30 నుండి సాయంత్రం 5 గం. వరకు) మరియు 17-1-66 సాయంత్రం 3 గం.ల లోపుగా పొందవచ్చును. టెండరు ఫారములు పోస్టులో పంపించవలయునని వెంటనే ఫారము ఖరీదుతోపాటు అదనముగా ఒక రూపాయి పంపించ వలయును.

ప్రిన్సిపాల్ అండ్ వార్డెన్.

ప్రకటన

నీలం బాబాద్ కంటోన్మెంట్ పాలకవర్గములో 1-4-1966 నుండి 31-3-1967 వరకు టోల్ టాక్స్ (కార్టర్ వారి) వసూలు హక్కు కాలుపై నీలం బాబాద్ కంటోన్మెంట్ కార్యాలయంలో 10-1-1967 సోమవారం ఉ॥ 11-0 గం॥ నీలం బాబాద్ కంటోన్మెంట్ బోర్డు వేలంకమిటీచే బహిరంగ వేలం నిర్వహించబడును.

2. పాట పాడుటకు అనుమతి పొందేముందు ఉద్దేశ్యంగలవారు ఎస్ కంబస్ సర్టిఫికెట్ తో సెక్యూరిటీగా కాకట్టుపెట్టుకు స్థిరాస్తి దస్తావేజు చూపించవలెను. ఇతర నిబంధనలు షరతులు నీలం బాబాద్ కంటోన్మెంట్ బోర్డు కార్యాలయపు నోటీసుబోర్డుపై ఆఫీసువేళలలో తూడవచ్చును.

(సం) అహుల్ వాలియ
ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్
నీలం బాబాద్ కంటోన్మెంట్ బోర్డు.

నీలం బాబాద్
తేది. 31-12-66

మూడెకరముల భూదానము

గంభీరావుపేటలో గ్రంథాలయ ప్రచారము

కరీంనగరం, జనవరి 8

డిసెంబర్ 26వ తేదీన కరీం నగరం జిల్లా లోకల్ బైజిలీ అధారిటీ చైర్మన్ శ్రీ వి. వెంకటరామారావు, కార్యదర్శి శ్రీ కె. బాహుమోదర్ రావు, ఎల్. ఎల్. ఏ. సభ్యులు శ్రీ యస్. వెంకటరెడ్డి, కాలం విభాగం బైజేయనులు శ్రీ వెంకటేశం, శ్రీ సి. వికల్, సిరిసిల్ల తాలూకా యువజన కాంగ్రెసు కార్యదర్శి శ్రీ సి. హెచ్. రాజలింగంమున్నగువారు గంభీరావుపేటకు వెళ్ళిరి. అచ్చట స్థాపించబడుచున్న శాఖాగ్రంథాలయమునకు స్థానిక గ్రామపంచాయతీ పక్కన ఒక చక్కని భవనము శాశ్వతముగ ఇవ్వబడుచున్నది. అట్టి భవనమును దర్శించిన తరువాత స్థానిక ఉన్నతపాఠశాల భవనములో గ్రామసర్పంచు శ్రీ రాజగౌడ్ అధ్యక్షతన జరిగిన సమావేశములో ఎల్. ఎల్. ఏ చైర్మన్ శ్రీ వి వెంకటరామారావు ఉపన్యసిస్తూ శాఖాగ్రంథాలయ స్థాపన కొరకు స్థానిక ప్రజలు చూపుచున్న ఉత్సాహమునకు తాము సంతోషమును ప్రకటించిరి. సర్పంచు శ్రీ రాజగౌడ్ మాట్లాడుతూ భవనముతో పాటు కొంత ఫర్నీచరు 500 రూపాయల నగదుకూడా విరాళముగా ఇచ్చుటకు పంచాయతీ పక్షమున ప్రకటించిరి. ఉపసర్పంచు శ్రీ పొరకటి, ప్రధానోపాధ్యాయులు శ్రీ వెంకటాచారి, సిరిసిల్ల యువజన సంఘ కార్యదర్శి సి. హెచ్. రాజలింగంగారలు ఇందుకై తగు విధముగ తోడ్పడుచు వెంబడియున్నారు. తదనంతరం శ్రీ మునిరొద్దిన్ గారు భూదాన యజ్ఞము క్రింద మూడెకరాల పొలమును దానము చేస్తున్నట్టుగ ప్రకటించారు. పరోపదేశ కార్యకర్తలుగ శ్రీ వెంకటరామారావు రాజపందర్భమును పురస్కరించుకొని ఇచ్చుచున్నట్టు వారు ప్రకటించారు.

హైదరాబాద్-ఎ

బుధవారం జనవరి 5

405.4 మీ (740 కిలోసై)

ఉ॥ 6-30 వందేమాతరము, 6-40 అం-వా, 6-45 భక్తి రంజని, 6-55 సూక్తి ముక్తావళి, 7-00 తె-వా, 7-15 లలిత సంగీతం 7-30 ఎ. వద్దులేటప్ప 7-45 షేక్ దావూద్: తబ్లా 8-00 అం-వా, 8-15 సంకీర్తనం, 8-30 యు. కృష్ణమూర్తి: వయొలిన్, 9-00 ప్రసార సమాప్తి.

11-45 ఉన్నత పాఠశాలలకు (పర్దూ) 12-15 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము, (విజయవాడ నుండి రిలే) 1-00 మహిళా సమాజం 1-30 అం-వా, 1-40 హిం-వా, 1-50 తె-వా, 2-00 కన్నడ శ్రోతలకు 2-10 ఉ-వా, 2-20 షేక్ దావూద్: తబ్లా 2-30 ప్రసార సమాప్తి.

సా॥ 5-30 స్థానిక ప్రకటనలు, 5-35 యెంకిపాటలు: రత్నం, బాలమురళి 5-50 వద్యపఠనం 6-00 అం-వా, 6-05 ప్రాంతీయ వార్తలు (ఉర్దూ), 6-15 ప్రాంతీయ వార్తలు 6-25 ప్రస్తుతాంశము, 6-30 వ్యావసాయిక విషయాలు (విజయవాడ నుండి రిలే) 7-00 తె-వా, 7-15 దీక్ష, 7-25 ముఖ్య ప్రకటనలు, విరామ సంగీతము, 7-30 చిత్రసీమ 7-45 శాలచక్రం: మన కర్తవ్యం ప్రసగము పి. ఎ. చౌదరి 8-00 రెండు రెళ్లు మూడు వాటిక రచన: నండూరివిఠల్ 8-30 సుగం సంగీత్, పుష్పా ఇనాందార్ 8-55 ప్రస్తుతాంశం 9-00 అం-వా, 9-15 ఉ-వా, 9-30 (ఢిల్లీ నుండి రిలే) 9-45 షేక్ దావూద్: తబ్లా 10-00 నవరస్ 10-30 అం-వా, 10-35 ప్రసార మాప్తి.

హైదరాబాదు బి

89.42 మీ (3355 కిలోసై)

(హైదరాబాద్ మాత్రమే)

ఉ॥ 6-30 హైదరాబాద్ ఎ వలె 7-45 ప్రసార సమాప్తి.

8-00 హైదరాబాద్ ఎ వలె 9-00 ప్రసార సమాప్తి.

11-45 ఎ. వద్దులేటప్ప 12-05 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 హైదరాబాదు ఎ వలె, 2-00 ఎ. వద్దులేటప్ప 2-30 ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

సా॥ 6-30 హైదరాబాద్ ఎ వలె, 7-00 తె-వా, 7-15 హైదరాబాదు ఎ వలె, 9-15 ఆంగ్లంలో 9-30 హైదరాబాదు ఎ వలె 9-45 యు. కృష్ణమూర్తి: వయొలిన్ 10-30 హైదరాబాదు ఎ వలె, 10-35 ప్రసార సమాప్తి.

విజయవాడ

857.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 వందేమాతరము, 6-40 అం-వా. 6-45 భక్తి రంజని, (హైదరాబాదు నుండి రిలే) 6-55 సూక్తి ముక్తావళి, 7-00 తె-వా, 7-15 లలిత సంగీతం (హైదరాబాద్ నుండి రిలే) 7-30 సంగీత శిక్షణ, 7-45 వేణువు: నిలయవిద్వాంసుడు 8-00 అం-వా, 8-15 హిం-వా, 8-30 హైదరాబాద్ వలె 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 11-45 ఉన్నత పాఠశాలలకు, 12-15 వార్తలు-వ్యాఖ్యలు, 12-30 కార్మికుల కార్యక్రమము, 1-00 మహిళా సమాజం (హైదరాబాద్ నుండి రిలే) 1-30 అం-వా, 1-40 హిం-వా, 1-50 తె-వా, 2-00 ప్రసార సమాప్తి.

సా॥ 5-30 స్థానిక ప్రకటనలు, 5-35 హైదరాబాద్ వలె 6-00 అం-వా, 6-05 వాద్యబృందము, 6-15 ప్రాంతీయవార్తలు, 6-25 ప్రస్తుతాంశము, (హైదరాబాద్ నుండి రిలే) 6-30 వ్యావసాయిక విషయాలు 7-00 తె-వా, 7-15 దీక్ష, (హైదరాబాద్ నుండి రిలే) 7-25 ముఖ్య ప్రకటనలు 7-30 శరీర వ్యాయామము-ఇరువురు లెత్తడం ప్రసంగం డా॥ కె. ఆర్. చౌదరి 7-40 ఈ మానవు పాట 7-45 వాద్య బృందం 8-00 బాటిక (హైదరాబాద్ నుండి రిలే) 8-30 ఫిల్మ్ సంగీతం 8-55 ప్రస్తుతాంశం 9-00 అం-వా, 9-15 ఆంగ్లంలో 9-25 విరామ సంగీతం, 9-30 ఢిల్లీ నుండి రిలే 9-45 అరియక్కుడి రామానుజ అయ్యంగార్ టి. ఎస్. కృష్ణన్: వయొలిన్ పాల్ఘాట్ టి. ఎస్. మణి అయ్యర్: మృదంగం 10-30 అం-వా, 10-35 ప్రసార సమాప్తి.

రొడీషియా సమస్య చర్చకు కామన్వెల్తు ప్రధానుల సమావేశం

భారతప్రతినిధిగా న్యాయశాఖా మంత్రి శ్రీ అశోక్ సేన్ నియామకం

న్యూఢిల్లీ, జనవరి 8

జనవరి 11వ తేదీనలాగోసులో జరుగనున్న కామన్వెల్తు ప్రధానుల సమావేశానికి, భారత న్యాయశాఖామంత్రి శ్రీ అశోక్ సేన్ భారత ప్రతినిధిగా వెళుతున్నారు.

రొడీషియా సమస్యను చర్చించుటకు బైజీరియా ప్రధాని ఈ సమావేశాన్ని ఏర్పాటుచేశారు. కామన్వెల్త్ సమావేశపువేదికలో నిమగ్నమై ఉంటాం కనుక ఈ సమావేశానికి వోజరు కాలేమని బైజీరియా ప్రధానికి భారత ప్రధాని శ్రీ శాస్త్రి వ్రాశారు.

శ్రీ సేన్ వెంట, విదేశాంగశాఖ కార్యదర్శి అజీంహుస్సేన్ కూడా వెళుతున్నారు.

జంటనగరాలలో సంచార పోస్టాఫీసు

హైదరాబాదు, జనవరి 8

త్వరలోనే హైదరాబాదు నీలం బాదాబాదు నగరాలలో సంచార పోస్టాఫీసు ప్రవేశపెట్ట బడుతుంది.

ఆంధ్రసర్కిల్ పోస్టుమాస్టర్ జనరల్ ఎ. స్వామినాథన్ ఈసమాచారాన్ని నేడు పత్రికాప్రతినిధులకు తెలిపారు. ఇట్టిపోస్టాఫీసు ప్రజలకు త్వరితగతిన తపాలా సౌకర్యాల సమకూర్చగలదన్నారు వీరు.

పూనా ఆంధ్ర సంఘ రజతోత్సవాలు

ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానంద రెడ్డి అధ్యక్షతన

పూనా, జనవరి 8

పూనా ఆంధ్రసంఘము రజతోత్సవాలకు ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి అధ్యక్షత వహించనున్నారు. ఈ రజతోత్సవాలు జనవరి 9న జరుగుతాయి.

మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వి. పి. నాయక్ ప్రధానాతిథిగావుంటారు.

ఈ రజతోత్సవాల సందర్భముగా సాంస్కృతిక ప్రదర్శనం, పాఠశాలా విద్యార్థులకు బహుమతులు, ఆరోగ్య కవ్వాలులు నాటకము మున్నగు కార్యక్రమాలున్నాయి- ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి ఒక సమావేశ మందిరానికి, అతిథిగృహానికి, పాఠశాల భవనానికి శంకుస్థాపనోత్సవము కావించి స్తారు కూడా.

పూనా ఆంధ్ర సంఘము వారు మూడున్నరలక్షల ఖర్చుతో వీటిని నిర్మించదలిచారు.

నామరూప్ ఫెర్టిలైజర్ కర్మాగారం

నిర్మాణానికి అస్సాంముఖ్యమంత్రి ప్రారంభోత్సవం

నామరూప్ (అస్సాం), జన 8

ఇక్కడ నామరూప్ ఫెర్టిలయిజర్ ఫ్యాక్టరీ నిర్మాణానికి అస్సాం ముఖ్యమంత్రి శ్రీ బి. పి. చాలిహా ప్రారంభోత్సవము జరిపారు.

ఫెర్టిలయిజర్ కార్పొరేషన్ ఆధ్వర్యాన ఏర్పాటయ్యే నాల్గు ఎరువుల కర్మాగారాల్లో నామరూప్ కర్మాగారం ఒకటి- అమ్మోనియా తయారు చేయడానికి సహజ వాయువును ఈ కర్మాగారములో వినియోగిస్తారు. సహకార్కాటిలో మూడెగనుల నుండి ఆలిండియా సంస్థ ఈ సహజ వాయువును సప్లయి చేస్తుంది

నామరూప్ ఫెర్టిలయిజర్ కర్మాగారానికిగాను 20 కోట్ల వ్యయం అంచనా వేస్తున్నారు. ఇందులో 8 కోట్లు విదేశీమారక ప్రదవ్యం ఉంటుంది.

ఈ కర్మాగారములో ఆతలటన్నుల అమ్మోనియం పల్చేటు, 55వేలటన్నుల యూరియా ఉత్పత్తి కాగలవు.

జనవరి 11న ఉత్పత్తి సంవత్సరానికి ప్రారంభోత్సవం

ఎగ్జిబిషన్ మైదానంలో ఏర్పాటుకు నిర్ణయం

హైదరాబాద్, జనవరి 8

ఉత్పత్తి సంవత్సరానికి రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానంద రెడ్డి జనవరి 11వ తేదీన ప్రారంభోత్సవము జరుపుతారు. ఈ ఉత్సవము ఎగ్జిబిషన్ గ్రౌండ్లో జరుగుతుంది. రాష్ట్ర ఆర్థిక మంత్రి, రాష్ట్ర పారిశ్రామిక శాఖలు అధ్యక్షులు డా॥ చెన్నారెడ్డి అధ్యక్షత వహిస్తారు.

ఉత్పత్తికి సంబంధించిన ప్రత్యేక ప్రదర్శనాన్ని కూడా ఏర్పాటుచేస్తారు. దానికి ముఖ్యమంత్రి ప్రారంభోత్సవం చేస్తారు.

రాజకీయ వాదులుగా మహిళలు.

జర్మన్ పార్లమెంటులో స్త్రీల ఆధిక్యత

బాన్, జనవరి 8

ఒకప్పుడు 49వరకు మహిళలుండే జర్మన్ పార్లమెంటు సమావేశములో యీసారి ఎన్నికల ఫలితముగా కేవలం 86గురు ఆడవారు మాత్రమే ఎన్నికకావటం కొందరికి ఆశ్చర్యకరముగానే వుంటుంది. ఈ మార్పువలన మహిళా వర్గపు నాయకురాలు ఒక రకంగా నష్టపోయారని కొందన్నారు. ఇది అసత్యం.

ప్రతి సంవత్సరము మహిళల ప్రాముఖ్యత పశ్చిమ జర్మనీ విధాన నిర్ణాయక సభలో కనిపిస్తుంది. ఒక సంవత్సరములో కొందరు ఆడవారు తగినంతమంది సభకు వెళితిరాదు.

సంవత్సరాల తరబడి పశ్చిమ జర్మనీ రాజకీయ రంగములో మహిళలు సుదృఢమైనస్థానాన్ని సంపాదించుకొని వున్నారు. మగవారితో సమానముగా వీరుకూడా వాదించటం, ప్రతిపాదనలు చేయటం మంచిచెడ్డలు విచారించటము నిర్ణయాలకు తోడ్పడటం జరుగుతూనే వున్నది. కాలక్రమేణా వీరికి యీ సౌష్ఠవం, జాగ్రత్తలభించాయి. వీటి ఫలితముగా వీరిలో కొత్త సద్గుణాలు కానవస్తున్నాయి. ఈనాడున్న వారిలో వున్న కొన్ని ప్రతిభావిశేషాలు, వీరి ముందు వారికలేవట.

1908నాటికే కొందరు మహిళలు ఎంతో ఆసక్తితో రాజకీయరంగంలో ప్రవేశించారట. ఇందుకు ఏ చట్టమూ అడ్డంరాదు వ్యక్తికి స్వతహాగావుండే స్వాతంత్ర్యమే, వీరి వ్యక్తిత్వాలను మున్ముందు కూడా తీర్చిదిద్దుతూ వుంటుంది. అప్పటినుంచీ వీరిస్థానము హోదాలు పెరుగుతూ వచ్చాయి. తరచుగా జర్ పోటీల్లో మూడుమార్లు స్త్రీలే నెగ్గటం అప్పుడు "మిస్ పార్లమెంటు" అనే బిరుదుతో వీరిని సత్కరించటం కూడా జరిగింది.

ఒకప్పుడు పార్లమెంటులోను, ఇతర పెద్ద సభలలోనవున్న ఆడవారిని చూచి "రంగులురంగులు" అనుకొనే వారట. ఈనాడు ఆ స్థితిపోయింది. వీరికూడా వ్యక్తిత్వము లభించింది; వీరుకూడా దైనందిన రాజకీయజీవితంలో ముఖ్యమైన భాగస్వాములుగా తయారయ్యారు.

పార్లమెంటేరియనులుగాను, రాజకీయ వాదులుగాను వీరి ప్రతిభ నిరూపితమైన సందర్భాలు ఎన్నో వున్నాయి. ప్రతి ప్రాంత సమావేశంలోను మహిళావక్తలు ప్రధిగా పాల్గొంటారు. వీరందరిలోకల్లా తక్కువ వయస్సు కలిగిన డా॥ ఉర్సులాకిప్ప వయస్సు 33 సంవత్సరాలు. జర్మన్ రాజకీయాలలో ఎంతో ముఖ్యమైన పాత్రను యీమె యీనాడు నిర్వహిస్తున్నది.

వీళ్ళంతా ఎలా పెద్దవాళ్లు కాగలిగారు? అని చాలామంది తర్జనభర్జనలు చేసినోవటంకూడా లేకపోలేదు. ఉదాహరణకు జర్మన్ మహిళలలో జర్నలిస్టు డాక్టర్లు, కార్మికసంఘనాయకురాళ్ళు సాంఘిక సేవకులు, ప్రభుత్వోద్యోగులు ఎందరో వున్నారు. వారిలాగానే వీరు కూడా రాజకీయ రంగములో మొదటినుంచీ ఆసక్తి చూపి యీ స్థాయికి రాగలిగారని చెపుతూ వుంటారు. మగవారినిచూచి రాజకీయాలు నేర్చుకొన్నవారు కూడా ఎందరో వున్నారు.

మొత్తం మీద వీరుండటము వలన పార్లమెంటుకు ఆ సంపూర్ణత ఆనిండుదనం వచ్చాయని అందరి విశ్వాసము. ఈ సంపూర్ణత యిలానే శతాబ్దాల వరకు కొనసాగుతుంది.

(యు.పి.ఎస్.)

తెనాలికిఆహారధాన్యాల సరఫరా

తెనాలి, జనవరి 8

తెనాలికి గోధుమ కోటా పెంచబడినది కాబట్టి ఇక గోధుమ కొరత ఉండబోదని జిల్లా సప్లయి అధికారి మునిరత్నం నాయుడు తెలిపారు. పంచదార, కిరసనాయిలు సరఫరా పరిస్థితి గూడా బాగుగానే ఉన్నదన్నారువీరు. గుంటూరు జిల్లాలో బియ్యం లెవీవిధింపబడుతున్నదని చిల్లర మరియు టోకు వర్తకులద్వారా ఇది పంచబడుతాయని తెలిపారు.

6వ సంయుక్త వారం

స్వాతంత్ర్య పరిపోషణలో నిమగ్నులైన భారత సైనికుల గాథా చిత్రం

చేతన్ ఆనంద్ వారి:

హఖీఖత్

(రాష్ట్రపతి పతకాన్ని పొందిన ప్రముఖ హిందీ చిత్రం)

తా॥ బాల్ రాజ్ సహాని, ధర్మేంద్ర, జయంత్, విజయ్ ఆనంద్, బాంద్ ఉస్మాని, నూతన నటి ప్రియ.

దర్శకత్వం: చేతన్ ఆనంద్ సంగీతం: మదన్ మోహన్

రాయల్ హైదరాబాద్ నటరాజ్ నీలం బాబాద్

రోజు 3ఆటలు: 2-45, 6-00, 9-30

4వ సంయుక్త వారం

ఆనంద్ గౌరి ఫిల్మ్స్ సమర్పించు పద్మిని పిక్చర్స్:

కథానాయకుడు కథ

(ఈస్టుమన్ కలర్) (తెలుగు)

దర్శకత్వం: బి. ఆర్. పంతులు

సంగీతం: కోదండపాణి

తా॥ యం. జి. రామచంద్రన్, నంబియార్, అందాల నాట్యతార జయలలిత, యల్. విజయలక్ష్మి

అశోక్ హైదరాబాద్ అజంతి నీలం బాబాద్

ఆటలు: 2-30, 6-00, 9-30

2వ వారం

శ్రీనివాస్ - వరంగల్

-పూర్ణా రిలీజ్

8వ సంయుక్త వారం

అసమాన హాస్యాసేరంతో నిండిన గాథా చిత్రం

ఎన్. ఎన్. సిప్పీ వారి:

గుమ్నామ్

(ఈస్టుమన్ కలర్)

(వయోజనులకు మాత్రమే)

తా॥ సంజీవ్ మనోజ్, మెహమూద్, ప్రాణ్, ధుమల్, తరుణ్ బోస్, మదన్ పురి, పాలెన్.

దర్శకత్వం: రాజానవాతే సంగీతం: శంకర్ జైకిషన్

నౌరంగ్ హైదరాబాద్ ప్యారడైజ్ నీలం బాబాద్

ఆటలు: 3-30, 6-30, 9-30

రీగల్ బోరంగాబాద్ రమేష్ విజాగాపాట్నం విజయ రిలీజ్

నేటి రాత్రి

పీస్ పిక్చర్స్:

పెళ్లికానుక

తా॥ ఎ. నాగేశ్వరరావు, బి. సరోజాదేవి, జగ్గయ్య, రేలంగి, గుమ్మడి.

దర్శకత్వం: శ్రీ ధర్.

అలంకార్-సికింద్రాబాద్

ఆటలు: 2-30, 6-00, 9-30

-నవయుగ

నేడే చూడండి

రీగల్-హైదరాబాద్

ఆటలు: 6-30, 9-30

రాజేశ్వర్-సికింద్రాబాద్

ఆటలు: 3-00, 6-30, 9-30

నేటి రాత్రి నేటి రాత్రి

సురేష్ ప్రొడక్షన్స్:

"రాముడు-భీముడు"

(కొత్త ప్రింటు)

సాగర్- హైదరాబాద్

ఒక వారం మాత్రమే

ప్రతిరోజు 3 ఆటలు: 2-30, 6-00, 9-30

ఒక వారం మాత్రమే

రాహుల్ మహల్ -ముషీరాబాద్, హైదరాబాద్

ఆటలు: 2-30, 6-00, 9-30

అంజలీదేవి సమర్పించు చిన్నీ బ్రదర్స్ వారి:

* సతీ సక్కుబాయి *

తా॥ అంజలీదేవి, రంగారావు, శాంతారావు, సూర్యకాంతం, గుమ్మడి.

శత దినోత్సవం చేసుకున్న చిత్రం మళ్ళీ విడుదలకు సిద్ధంగా వున్నది

కమల్ టాకీస్- హైదరాబాద్

నేడే చూడండి!

భరణీవారు సమర్పించుచున్న మరో మహత్తర చిత్రం

రత్నమాల (తెలుగు)

తా॥ ఎ. నాగేశ్వరరావు, భానుమతి, సూర్యకాంతం, సి. ఎస్. ఆర్., ముక్కామల, డా॥ సుబ్బారావు.

ప్రతిరోజు 3 ఆటలు: 2-30, 6-00, 9-30

—ఉదయశ్రీ రిలీజ్

కరీం నగరం జిల్లాలో గ్రంథాలయఉద్యమము

కరీంనగరం, జనవరి 3

ఉమర్య కరీంనగరం జిల్లా లోకల్ బైజరీ జిల్లా ట్రెజరీ (శ్రీ బి. వెంకటరామారావు. కార్యదర్శి శ్రీ కె. రామోదర్‌రావు మంత్రి వెళ్ళి అచట పంచాయతీ సమితి సమావేశ మందర్భమున హాజరయిన గ్రామ సర్పంచులు పంచరిని కలుసుకొని తమతమ గ్రామాలలో గ్రంథాలయ సెస్సు సక్రమంగా వసూలు చేయుటకును, గ్రామాలలో నిర్వహింపబడు పంచాయతీ గ్రంథాలయాలను కనుగుణముగా నిర్వహించవలసిందిగా కోరుచు సంప్రదించారు. గ్రంథాలయ సంఘ సభ్యులుగ చేరుటకు విజ్ఞప్తి చేయబడినది. శ్రీ వెంకటరామారావు మంత్రి నిరిసిల్ల శాఖా గ్రంథాలయాలను దిర్శించారు- శ్రీ బి. వెంకటరామారావుగారు సెప్టెంబరు 22వ తేదిన భీమదేవరపల్లి సమితి సమావేశములో గ్రంథాలయ ఉద్యమ ఆవశ్యకతను గూర్చి ప్రసంగించారు సమితి అధ్యక్షులు శ్రీ జి. శ్రీరంగారావు గ్రంథాలయ సెస్సు సక్రమంగావసూల్ చేయుటకు ప్రత్యేక శ్రద్ధ గయికొనుటకు హామీనిచ్చారు. అచటి గ్రామాలలో చాలాచోట్ల గ్రంథాలయములును, పఠనామందిరములు నిర్వహింపబడుచున్నవి. గ్రంథాలయ ఉద్యమానికి ఇంత చక్కటి వాతావరణము కలిగియున్నపుడు గ్రామ పంచాయతీలు జిల్లా లోకల్ బైజరీ అథారిటీతోను, జిల్లా గ్రంథాలయ సంఘముతోను సంబంధము పెట్టుకొని ప్రభుత్వము తెలంగాణాకు కేటాయించిన 75 వేల రూపాయలనుండి ఆర్థిక సహాయము పొందవచ్చునని అన్నారు. అచటి యస్. ఇ. ఓ. శ్రీ నరసింహస్వామిగారు ఇందుకయి ప్రత్యేక శ్రద్ధ చూపుచున్నారు.

24వతేదిన జగిత్యాల సమితి సమావేశములో శ్రీ బి. వెంకటరామారావు ప్రసంగిస్తూ గ్రామానికి నాలుగు ప్రధానసంస్థలలో గ్రంథాలయము ఒకటనియు, ప్రధాని లేవదీసిన బైజవాన్, బైకిసాన్, నినాదములతో పాటు ఈ ఆత్యయిక పరిస్థితిలో బైజైశ్రీరియన్ నినాదమును జత పరచుట యోచేని అవసరమనియు అన్నారు. యల్-యల్, ఎ సెక్రెటరీకూడ పాల్గొని గ్రంథాలయసెస్సు సక్రమంగా వసూలు చేయుటకు సర్పంచులందరితో సంప్రదించారు. సమితిఅధ్యక్షులు శ్రీ రాజేశ్వరరావు తగు శ్రద్ధ గయికొనుటకు వాగ్దానము చేశారు జిల్లాపంచాయతీ అధికారి దివాన్ పంచాయతీ అధికారి శ్రీలక్ష్మారెడ్డి పంచాయతీ ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్ శ్రీ కృష్ణయ్యగారలుకూడ సక్రమంగా పన్నులు వసూలు చేయుటలో శ్రద్ధతీసుకోవాలన్నారు. ధర్మపురిలో శాఖా గ్రంథాలయము స్థాపించుటకు అచట ఉచితముగా శాశ్వత భవనము నిప్పించుటకు సమితి అధ్యక్షుని తో ఎల్. ఎల్-ఎ- అధ్యక్షులు సంప్రదించగా తమ సుముఖతను వెల్లడించారు.

"కృషితో నాస్తి దుర్భిక్షం"

జనవరి నెలకు రైతులకు సూచనలు

జనవరి మాసములో పెరటి తోటల విషయములో ఈ కింది జాగ్రత్తలు తీసుకోవాలి జంగాలాదుంపలు వేంపై భాగానికి వచ్చి ఎండకీ, గాలికీ లోను కాకుండా మట్టిని పైకితోయాలి. బంగాళా దుంపలకు ఆలస్యముగా వచ్చే మచ్చ తెగులూ, బరి జె పురుగుల ద్వారా నష్టము వాటిల్లకుండా 5:5:50 బోర్డో మిశ్రమాన్ని 50 0/0 డి. డి. టి. నిమార్చి మార్చి 15రోజుల కొక పర్యాయము చల్లాలి చిక్కుళ్ళలోని రసాబ్ని పీల్చే ఒక విధమైనపచ్చ పురుగును నిర్మూలించడానికి ఒక ఔన్స్ ఎం/డిన్ని 8 లేక 4 గ్యాలన్‌ల నీటిలో కలిపి చల్లాలి కేబేజి, కాలీఫ్లవర్‌లకు కూడా ఈపురుగులు పట్టకుండా దీనిని చల్లవచ్చును. ఎండ దెబ్బ తగలకుండా కేబేజి, కాలీఫ్లవర్ మొక్కలపై భాగములో నీడతగిన పర్పాటు చేయాలి రేగడుగుల దూరములో అవవ, పుచ్చ విత్తనాలను నాటాలి. ఈ మాసములోనే ఉల్లి నారును ముదిరి పోకుండా విడదీసి పాతాలి.

పొగ తోటలు

పొగమొక్కల ఆకుల రంగు ఆకుపచ్చగా మారిన వెంటనే మొదటి కోతకు రెండు, మూడు రోజుల ముందుగా మొక్కయొక్క తలను తుంచివేయవలెను. ఈ విధముగా తుంచివేయుటవలన ఆకు నాణ్యము చెడకుండా పెరిగి నూటికి 10, 15 పాళ్లు ఎక్కువ దిగుబడి వచ్చును. ఆకులు కారు పచ్చగా ఉన్న మొక్కలకు తలతుంచిన ఆకులు బాగా కారెక్కి సరిగా క్యూరుకావు అందుచేత నాటితల తుంచకూడదు. తల తుంచుటవలన పుట్టిన పిలకలను సకాలములో తీసి వేయవలెను. లేదా, తలతుంచిన వెంటనే చిన్న కుంచెతో పైండు అరు ఆకుల మొదళ్ళలో పిలకలు పుట్టేచోట ఉండే చికనించని ఆకు మొగ్గలమీద చిన్న కుంచెతో కొబ్బరి నూనెను వేయడమువలన ఈమొగ్గలు అణగిపోయి పిలకలు పుట్టవు.

సమానముగాను, బాగాను పండిన ఆకులను మాత్రమే విరవ వలెను. కక్కుపపాడవుగల ఆకులను క్యూరింగ్ చేయుట సామాన్యముగా లాభదాయకము కాదు. ఆకులు కోయునపుడు ఎక్కువ పండినవిగా గాని, ఎక్కువ పచ్చివిగా గాని ఉండరాదు. అలాంటి ఆకులను క్యూరింగ్ చేసినట్లయితే చాలా నాణ్యతగల ఆకు దిగును. కాంటాక్టు పద్ధతిలో కోతకు ఇచ్చినట్లయితే ఇష్టము వచ్చినట్లుగా ఆకులనెక్కువగా పండినవాటిని, పచ్చివాటిని కలిపి విరవడం జరుగుతుంది. అందుచేత కాంటాక్టు పద్ధతిపై కోతకు యివ్వడము మానాలి. ఆకులను సక్రమంగా పట్టుకొనకుండటమువలన ఆకులు బాగా వాడిపోవడం వలన ఆకులు దెబ్బతిని వాటి నాణ్యత తగ్గుతుంది. ఆకులను విరిచే సమయంలోను, అట్లు వండికి తీసుకొని వెళ్ళేటప్పుడు, అట్లే సమయములోను ఆకులను జాగ్రత్తగా పట్టుకొని ఆకులు నలగకుండా చూడవలెను. అట్లుటకు ముందుగా ఎక్కువగా పండిన ఆకులను, పండుఆకులను, పచ్చి ఆకులను వేరుచేయడం మంచిది. కారములో ఎక్కువగా పండిన ఆకులను దిగువ వరుసలలోను, పచ్చిఆకులను పైవరుసలలోను పేర్చాలి. వివిధ రకముల పొగాకు ఆకులను ఒకే కారములో ఎక్కించరాదు.

ఒక కర్రకు 90-100 మంచి ఆకులను మాత్రమే అల్లవలెను. ఈవిధముగా అల్లినకర్ర సుమారు రకపాములు తూగుతుంది ఒక్కొక్కగుత్తికి మూడు ఆకులను కట్టవలెను. గుత్తిలోని కులను ఒకదానిపై ఒకటి పేర్చి మడిచి అల్లినట్లయితే క్యూరింగు చేసేటప్పుడు ఆకుల లోపలి భాగములకు సరిగా గాలి చొరకమచ్చ(స్పాంటిలేక డన్కు) ఏర్పడుతుంది. అందుచేత సరిగా గాలి పోసుకొనడానికి వీలయేటట్లు గుత్తిలోని మూడు ఆకులను వాటి కెనుక భాగము ఎదురెదురుగా వుండేట్లు అల్లవలెను. ఒంటిబారనలో 650-700 కర్రలకంటె ఎక్కువ ఎక్కించరాదు.

ఈనెలాఖరుకు ముందుగా నాటిన బంకపొగాకు తలతుంచడానికి సిద్ధముగా వుంటుంది మొక్క పొడుగుబట్టి 10నుంచి 14ఆకులను వదిలి తలతుంచాలి. అవసరమైనప్పుడు పిలకలను తుంచివేస్తుండాలి.

అరటి సేద్యము

కర్పూర చక్కెర కేళితోటలు జనవరినెలలో వేయడం మంచిది. మొక్కకు మొక్కకు మధ్య 7న్నర అడుగుల దూరంవుంచి 15 అంగుళముల వెడల్పు, 15అంగుళముల లోతు గల గోతులుతీసి దుంపకు దెబ్బతగలకుండా మంచి మాద పిల్కలనుతీసి వేళ్ళను దుంపకుట్టానికి కోసివేసి తలలను 1న్నర అడుగుల ఎత్తున నరికివేసి గోతికొక్కటి చొప్పున ఎకరానికి సుమారు 775 పిల్కలనుపాతి, చుట్టూ మట్టినిబిగత్రొక్కి చిన్నచిన్న పాదులు చేసి, నీళ్లలములో నీరుపోస్తూ పెంచాలి.

తొలకరిని శీతగట్టున నాటిన అరటి తోటలకు జనవరిలో 12 ఆండ్ల పళ్ళుపండ ఎరువువేసి కలియదున్నాలి. డెల్టాలో కాలువల నీటి ఆధారముతో పెరిగే తోటలకు తగినంత నేరుళనగపిండిని గాని, ఇతర రసాయనికపుఎరువులను గాని, బాగా చీకిన పశువుల ఎరువును గాని వేయాలి.

కొబ్బరి తోటలు

కొబ్బరియాకులుపట్టే తెగుళ్ళను నివారించడానికి 1 శాతము బోర్డో మిశ్రమాన్ని చల్లాలి. ఈ విధముగా ఆకులకుపట్టే తెగులు కొబ్బరి పంటను తగ్గిస్తుంది. కొబ్బరితోటలో మొలిచే గడ్డి, కలుపు మొక్కలు నేలలోని తేమను పీల్చుకొని కొబ్బరి మొక్కలకు తగినంత తేమ లభించకుండా పీల్చివేస్తాయి. అందుచేత ఇటువంటి మొక్కలను పీకివేయడంమంచిది. దీనికి నట్టపల మధ్య జూనియర్ హోలు వినియోగించడంమంచిది పచ్చేపనికి కెట్టుకుదీసుపెట్టుటకై ఈనెలలో కెట్ట చుట్టూ పళ్ళాములు కట్టాలి. కొత్తగా నాటిన మొక్కలకు నీరానికి రెండు పర్యాయములు నీరుపోయాలి.

నవజర్మనీకి విద్యార్థినులపునాదులు

వ్యాపార రంగానికి మహిళలతో ద్వారాటు

హాంబర్గు, జనవరి 3

హాంబర్గు నగరంలోని సముద్రపు సమీపంలో, విద్యార్థి వసతి గృహాల విస్తరణకు ప్రారంభోత్సవం జరిగింది. యిటీవలనే ఫేషన్, టెక్స్‌టైల్స్, గ్రాఫిక్స్, అడ్వర్‌టైజింగ్ మొదలయిన అశాలలో ప్రత్యేకంగా విద్య నభ్యసిస్తున్న యీ కళాశాల విద్యార్థినీ,వి ద్వార్థులకు కొంతశాలవా వసతి గృహాల కొరతవుంటూ వుండేది. లోగడనే కొన్ని భవనాల నిర్మాణం కూడా జరిగింది. ఈ కొత్త భవనాలకు మళ్ళీ మళ్ళీ అంకస్తులు రావడంతో మరికొందరు విద్యార్థులకు నివాస సౌకర్యం లభించింది.

ఎంతో విశాలమైనవి గదులు. వీరి క్కడ చదువుకొన్నంత శాలమూ యీ గదుల్లోనే హాయిగా వుండవచ్చు. ఈ వృత్తి విద్య కళాశాల, పశ్చిమ జర్మనీలోకెల్లా పెద్ద కళాశాలల్లో ఒకటి. ప్రతిరోజూ పదిహేందలుమంది ఎనిమిది వందలమందిదాకా యిక్కడకు విద్యనేసం వస్తారు. వీరిలో చాలామందికి వసతి గృహాలు అవసరం. వీరంతా ఇయటి పూర్వమునుంచి వచ్చేవారేకనుక యిందుకు కారణం. పశ్చిమ జర్మనీలో అంతాంటి విద్యా సంస్థకు అసమానమైన ప్రాముఖ్యతనిస్తారు. రోజులు గడుస్తున్న కొద్దీ యిది బాగా ప్రచారంలోకి వస్తున్నది.

అసలీ సంస్థ యీనాటిదికాదు. 1887 లో మహిళా సంక్షేమాన్ని ఆశిస్తూ, దీన్ని నెలకొల్పారు. మహిళలకు కూడా వుద్యోగాలను కల్పించాలని, వారి శక్తి సామర్థ్యాలూ సద్వినియోగంకావాలని ఆశిస్తూ, యీ పర్పాటుచేశారు. జర్మనీలో ఆనాడు వున్న 40 మిలియన్ల మందిలో రెండు మిలియన్ల మంది మాత్రమే వుద్యోగస్తులు. వీరి సంఖ్యను పెంచి, యితరులకు కూడా వృత్తి విద్యలలో శిక్షణ నివ్వాలనే భావంతో యీ వృత్తి విద్యల కళాశాలను నెలకొల్పటం జరిగింది.

ఇక్కడనేర్చే వృత్తి విద్యలు ఎంతో ప్రయోజనకారిగా వుంటాయి. దళాల్లో తరబడి యీ సంస్థ దిగ్విజయంగా పనిచేస్తున్నప్పటికీ కాలానికి అనుగుణంగా బోధనాంశాలను మారుస్తూనే వచ్చారు. ఇందులో వుంటేవారు చాలా వరకు ఆడవారే. వస్త్రాల్లోను, అలంకరణలోను కాలాన్నిబట్టి మారే పద్ధతులను, కొత్త కొత్త విధానాలను వీరికి బోధిస్తూ వుంటారు. ఈనాడు యిందులో ప్రధానమైన బోధనాంశాలుగా వున్నవి బాలురు. మొదటిది ఫేషన్. మారుతున్న ఫేషన్లు కూటి మంచి దేద్దలను గురించి యీ అంశం క్రింద దెవుతారు. రెండవది-టెక్స్‌టైల్స్ అంటే వస్త్రాలన్నమాట. వస్త్రాలు, నాటిని దుస్తుల్లోకి మార్చివేసే విధానమూ ఎప్పటికప్పుడు మారిపోతూ వుంటాయి. 'టెక్స్‌టైల్స్'కు వుండవలసిన సమాచారాలు వాటి నుంచి మెరుగులు గురించి యిక్కడ బోధిస్తారు. తరువాత అంశం, గ్రాఫిక్స్' వ్యాపార చిత్రకళకు సంబంధించిన పాఠాలను యీ అంశం క్రింద బోధిస్తారు. నాలుగవది. ప్రకటనలు. ప్రకటనలు చేకరించే తీరు, వాటిని ప్రకటించేతీరు యిందులో దెవుతారు.

నవజర్మనీకి వీరే నిర్మాతలు. రేపటి వ్యాపార రంగాన్నియీ విద్యార్థినులే నిర్వహించాలి గనుక, వీరికివ్వవలసిన శిక్షణ ఎంతో ప్రాముఖ్యతతో కూడుకొన్నది. (యు. పి ఎస్.)

అంటువ్యాధి నివారణ

హానోవర్, జనవరి 3

"మీజిల్స్" అనే అంటువ్యాధి ఒకటి యిటీవలనే పశ్చిమ జర్మనీలో చిన్న కలవరాన్ని రేకెత్తించింది. దీన్ని ప్రతికూలిస్తూ, దీని నివారణకు యిక్కడి వైద్య నిపుణులు రెండు కొత్త మందులను తయారుచేశారు. ఫీల్డు యూనివర్సిటీ డైరెక్టరు ప్రొఫెసర్ రిచర్డు హోస్ యీ విషయాన్ని యిటీవలనే వెల్లడిచేశారు.

"మీజిల్స్" నిజంగా యిక్కడివారిని ఎంతగానో బాధిస్తూవుండేది. ఈ కొత్త మందులవలన సత్ఫలితాలు కలుగుతాయని అందరూ ఆశిస్తున్నారు. (యు. పి ఎస్.)

మేకల ఆహారంలో ఉప్పు

మనకు వ్యవసాయములో తోడ్పడే పశువుల ఆహారములో ఉప్పుచేర్చడము వలన వాటికి ఎంతో మేలుచేకూరుతుంది అదేవిధముగా మేకలకు కూడా ప్రతిదినమూ పెట్టే ధాన్యములతో పాటు 1 శాతము ఉప్పును కలిపిపెట్టాలి

మేకలు బాగా పెరగడానికీ, పాలివ్వడానికీ వాటికిచ్చే ఆహారంలో ఖనిజ సంబంధమైన పదార్థములను చేర్చాలి. మేకలకు శాస్త్రీయం, శాస్త్రీయపు ఖనిజములు చాలా ముఖ్యమైనవి. ఎముకలపొడిని వాటి ఆహారములో కలిపి పెట్టినట్లయితే పైన పేర్కొనిన ఖనిజాలు వీటికి పుష్కలముగా లభిస్తాయి (ఇ పి.ఎ.ఆర్.)

దంత వైద్య గ్రాడ్యుయేట్లందరకూ ఉద్యోగాలు లభించవు

అఖిల భారత దంతవైద్య మహాసభను పారంభిస్తూ రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి ప్రకటన

హైదరాబాదు, జనవరి 3

ఇకమీదట దంతవైద్యములో ఉత్తీర్ణులైనవారందరకూ ప్రభుత్వం ఉద్యోగవసతి చూపలేదనీ, వారువ్యాంతప్రాక్టీసు పెట్టుకోవలసిందేనని ౨౦వ అఖిలభారత దంతవైద్య మహాసభను ప్రారంభిస్తూ రాష్ట్ర ఆరోగ్య శాఖా మంత్రి శ్రీ శివరామ ప్రసాద్ అన్నారు.

రాష్ట్రంలోని దంత వైద్యులకు నాణ్యత ప్రణాళికలో కొన్ని సౌకర్యాలు కల్పించబడుతాయని మంత్రి చెప్పారు పశిల్లా కేంద్ర వైద్యశాలలోనూదంతవైద్యశాఖమపర్పాటు చేస్తామనీ, ఇందువల్ల కొందరికయినా ఉపాధి సౌకర్యం కలుగుతుందని అన్నారు.

వీలయినంతత్వరలో దంతవైద్యంలో పోస్టు గ్రాడ్యుయేట్ కోర్సులు కూడా ప్రారంభించాలని సంకల్పించామనికూడా శివరామ ప్రసాద్ చెప్పారు.

మూడు రోజులపాటుజరిగే ఈమహాసభకు దేశం నలు దెరగులనుండీ ప్రతినిధులు వచ్చారు.

అఖిల భారత సంఘ అధ్యక్షులు, శ్రీ కె. యం. గాంధీ, ఆహ్వాన సంఘ అధ్యక్షులు డా॥ యం. జి. రావులు సభలో ప్రసంగించారు.

శ్రీ లచ్చన్న సంతాపం

హైదరాబాదు, జనవరి 3

పరిపాలనా సామర్థ్యాన్ని ప్రదర్శించిన శ్రీ బి పి. మీనన్ మరణానికి, స్వతంత్ర పార్టీ నాయకులు శ్రీ జి. లచ్చన్న తమ సంతాపాన్ని ప్రకటించారు. వీరి మరణం దేశానికే తీరని లోటని శ్రీ లచ్చన్న అన్నారు.

నేషనల్ రైల్వేమజ్దూర్ యూనియన్ సభలు

హైదరాబాద్, జనవరి 3

నేషనల్ రైల్వేమజ్‌దూర్ యూనియను నిజాం హైదరాబాదు మండల కార్మిక విద్యామహాసభలు 29 30 డిసెంబరు 1965న మహబూబ్‌నగరు పట్టణంలో నిరాడంబరంగాఉత్సాహాన్ని పెల్లుబుకచేశేలా జరిగాయి. శ్రీ ఎన్ పురుషోత్తం మహబూబ్‌నగరు శాంతి కార్యదర్శి అధ్యక్షత వహించారు. వివిధ ప్రాంతాలనుంచి 80మంది కార్మిక సంఘ కార్యకర్తలు రెండు రోజులు మహాసభలకు హాజరయి వివిధ పరిధిల్లో కార్మికసంఘాలుఎదుర్కొంటున్నగడ్డు సమస్యలను తున్నముగా చర్చించారు. కార్మిక సంఘాల పురోభివృద్ధికినిర్మాణాత్మక సూచనలుసూత్రీకరణగా అంగీకరించారు.

అంతకుముందు సభ్యులను మహాసభలో పాల్గొనవలసిందిగా ఆహ్వానిస్తూ ఉపకార్యదర్శి శ్రీ పి.ఎల్. నరసింహారావు ఇలాంటి కార్మికవిద్యా ప్రచార సమావేశాలు సభలు విశేషంగా జరిపి ప్రస్తుతము దేశము ఎదుర్కొంటున్న కష్టదశను అవలీలగాఅధిగమించేందుకు ఎంతైనా అవసరము. ఇకముందు ఇలాంటి మహత్తర ఆశయ సాధనకు కార్మికులుకార్మిక కార్యకర్తలునిశేషమైన శ్రద్ధచూపవలసిదిగాఇజ్ఞప్తిచేశారు

శ్రీ ఎస్ బి గిరి ప్రముఖ కార్మిక నాయకులు నేషనల్ రైల్వేమజ్‌దూర్ యూనియన్ మధ్య రైల్వే విభాగానికి ఉపాధ్యక్షులుగా ఎన్నికయినందుకు హర్షాన్ని వెలిబుచ్చింది మహాసభ.

శ్రీ ఎం. సజ్జాదలి కోశాధికారి వందన సమర్పణతో సమావేశాలు ముగిశాయి.

మహబూబ్‌నగర్ జిల్లా గవర్నమెంటు డ్రైవర్సుఅసోసియేషన్

మహబూబ్‌నగర్, జనవరి 3

మహబూబ్‌నగరం జిల్లా గవర్నమెంటు డ్రైవర్సు అసోసియేషన్ సమావేశము 26-12-1965 తేదీ మధ్యాహ్నం 3 గంటలకు జిల్లా పరిషత్ ఆఫీసులో ఆంధ్రప్రదేశ్ గవర్నమెంటు డ్రైవర్సు అసోసియేషన్ ప్రెసిడెంట్ శ్రీ కె. రమాలింగారి అధ్యక్షమున, జిల్లా గవర్నమెంటు డ్రైవర్సు అసోసియేషన్ ప్రెసిడెంటుగారైన పి. ఎస్. లాచరస్‌గారి అధ్యక్షతలో జరిగినది. సభకు కార్యదర్శి అధ్యక్షులు శ్రీ మల్లయ్యగారు హాజరై తగునలహాలిచ్చిరి. సభకుసుమారు 50 మందిసభ్యులు కూడాహాజరై, ఈ కింది తీర్మానములు చేయడమైనది.

(1) మన ఆంధ్రప్రదేశ్ గవర్నమెంటువారు డ్రైవర్ల అసోసియేషన్ అవశ్యకతను గుర్తించి రిజిస్టరైజ్ చేసి సందుకుసభ్యులందరుకృతజ్ఞతలెలుపుట.

(2) ప్రతి సభ్యుడు వారి జీతములో ఒకరోజు వేతనము నేషనల్ డిఫెన్స్ ఫండ్‌గా ఇచ్చుటకున్నూ, సభ్యులు యావన్మందీ ప్రభుత్వమునకు అండదండలుగాయుండి ఎట్టి త్యాగాలకైనా సిద్ధపడవలెనని ప్రతిజ్ఞ చేయుట కు పాఠకం/త్యము కాపాడుటకు.

(3) ప్రతిసభ్యుడు సభ్యత్వ రుసుము రు. 5/- చెల్లించవలెను. మరియు ప్రతి ఒక్క సభ్యుడు నెలకొకంటికి రు. 2/- చందా ఇచ్చుట.

(4) ప్రతి సభ్యుడు రుసుములో నుండి రు. 8/- కేంద్ర సంఘమునకు ఇచ్చుట ఇట్టి డబ్బు జిల్లా సంఘ కార్యదర్శి పేర ప్రతినెల మొదటివారంలోనే సక్రమముగా పంపవలెను. అందుకు అధికార శరీరము పొందవలెను.

(5) ప్రతిఒక్క డ్రైవరు ఈ సంఘములోనేరి తనకునూ ప్రభుత్వమునకునూ సహాయపడవలెను.

శ్రీ పి. సుబ్బారావు సంయుక్త కార్యదర్శి వందన సమర్పణతో సభ ముగిసినది.

ఇన్‌కంటాక్స్ డిపార్టుమెంట్

ఆంధ్రప్రదేశ్

స్టెనోటైపిస్టుల ప్రత్యేక వేతనంతో లోవర్ డివిజన్ గుమాస్తాల పదవులకు పెద్దాల్డు తరగతులు / జాతులనుండి మరియు రు. 110-8-181-4-155-ఇవి-4-175-5-180 స్కేలు లో లోవర్ డివిజన్ గుమాస్తాల పదవులకు (లోవర్ డివిజన్ గుమాస్తాలకు) మరియు రు. 20/- అలవెన్సుతో ప్రత్యేక వేతనంతో లోవర్ డివిజన్ గుమాస్తాలకు పెద్దాల్డుజాతుల అభ్యర్థులనుండి మాత్రమే దరఖాస్తులు కోరబడుచున్నవి. పదవులు ప్రస్తుతం కాంట్రాక్టులైనవి అయితే భాయంచేయవచ్చును. అభ్యర్థులను ఆంధ్రప్రదేశ్‌లోని ఇన్‌కంటాక్స్ శాఖయొక్క ఏ కార్యాలయంలోనైన నియమించవచ్చును. కనీస విద్యాయోగ్యతలు: వయస్సు (1) ప్రత్యేక వేతనం (స్టెనోటైపిస్టులు) లో లోవర్ డివిజన్ గుమాస్తాలు (ఎ) మెట్రిక్యులేషన్ లేక సమానమైన పరీక్ష. (బి) షార్టుహ్యాండ్ మరియు టైపింగ్‌లలో నిమిషానికి 80, 40 పదముల వేగం (2) లోవర్ డివిజన్ గుమాస్తాలు: మెట్రిక్యులేషన్ లేక సమానమైన పరీక్ష 1-4-1966 కు 18 సం. నిండియు 26 సం. నిండని వయస్సు. 1-4-1966 కు 18 సం. నిండియు 26 సం. నిండని వయస్సు కలిగియుండవలెను. 1-4-66కు 26 నుండి 30 సంవత్సరములలోపు వయస్సు శ్రేణిలో వున్న వారు కూడా దరఖాస్తులు పంపవచ్చును 26 సం॥ నిర్ణీత వయఃపరిమితిలో కోరబడిన వారు లభించనియెడల 26 నుండి 30 సం. వయస్సు శ్రేణిలోవున్న వారి విషయం పరిశీలించబడును. అభ్యర్థులకు 7-2-66న (ఉ॥ 10-30కు) గణితము, (సా॥ 2-30కు) ఇంగ్లీషులో వ్రాత పరీక్ష వుండును. 8-2-66న ఇంటర్వ్యూలో షార్టుహ్యాండ్, టైపింగ్‌లో వేగపు పరీక్షగలదు. (వరుస నెంబర్లు పరీక్ష వెన్యూను వ్యక్తిగతంగా అభ్యర్థులకు తెల్పబడును) పరీక్షలు, హైద్రాబాద్, విజయవాడలలో జరుపబడును. దిగువ వివరములతో దరఖాస్తులు 20-1-1966కు ఇన్‌కంటాక్స్ ఇన్‌స్పెక్టింగ్ అసిస్టెంట్ కమీషనర్లకు అభ్యర్థులు పరీక్షలకు హాజరుకాదలచిన కేంద్రమునకు (దిగువ అడ్రసుకు) అందజేయవలెను. (ఎ) పూర్తి పేరు (బి) అడ్రసు (సి) పుట్టిన తేది (డి) విద్యాయోగ్యతలు (1) అకడమిక్ (2) సాంకేతిక టైప్‌రైటింగ్, షార్టుహ్యాండ్ (ప్రత్యేక వేతనంతో లోవర్ డివిజన్ గుమాస్తాల విషయంలో) (ఇ) పెద్దాల్డుజాతులు/తరగతులకు చెందినవారా (ఎఫ్) ఎ ప్లాయిమెంట్ ఎక్స్ఛేంజి రిజిస్ట్రేషన్ నెంబరు.

అభ్యర్థులు ఇంతకుముందు రిజిస్టర్ చేయించుకోనియెడల సమీపమునగల ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజి రిజిస్టర్ చేయించుకొని దరఖాస్తు ఫారములో అట్టి నెంబర్ పేర్కొనవలెను. వయస్సు విద్యాయోగ్యతల విషయంలో రూఢి మరియు అభ్యర్థులు పెద్దాల్డు జాతుల/తరగతులకు సంబంధించిన క్లెయిమ్ ఆధారాన్ని దరఖాస్తులో పేర్కొనవలెను.

అడ్రస్: 1వ రోజి 'భాగ్యనగర్' సైఫాబాద్ హైదరాబాద్/సెంట్రల్ రెవిన్యూ బిల్డింగ్, జింగ్‌హామ్‌పేట్, P. O విజయవాడ-2.

DA-29(186)/6

జంటనగరాలలో 7-1-66 శుక్రవారం ఉ॥ 11 గంటల ఆటతో ప్రారంభం

శ్రవణ పేయమైన శ్రీ టి. చలపతిరావు సంగీతంతో నిపుణుడైన....
శ్రీ వి. మధుసూదనరావు దర్శకత్వంతో.....
మేటి తారాగణంతో తమ్మారెడ్డి కృష్ణమూర్తిచే తయారు చేయబడిన
మహత్తర సాంఘిక చిత్రం.....

రవీంద్ర ఆర్ట్ పిక్చర్స్:

జమీందార్ (తెలుగు)

★

-: మేటి నటీనటులు -

ఎ. వాగేశ్వరరావు,
కృష్ణకుమారి,
రేలంగి,
ఎల్. విజయలక్ష్మి,
గున్నుడి,
హేమలత,
లింగమూర్తి,
సూర్యకాంతం,
మిక్కిలినేని,
సత్యనారాయణ,
నెల్లూరు కాంతారావు,
నాగభూషణం,

★

ఓకే పర్యాయం:

సాగర్ - కమల్ - అంజలి

హైద్రాబాద్ చాదర్‌ఘాట్ హైద్రాబాద్ సికింద్రాబాద్

సాగర్, అంజలిలో మొదటివారం ప్రతిరోజు 4 ఆటలు: 11-00, 2-30, 6-15, 9-30

కమల్‌లో: శుక్ర, శని, ఆది 4 ఆటలు:

మరియు లక్ష్మి - వరంగల్ రమేష్ - నిజామాబాద్

వాణి రిలీజ్.

7-1-66 శుక్రవారం మ॥ 12-30 కు గొప్ప ప్రారంభం

యుద్ధ సన్నివేశాలు, నటనా నైపుణ్యం, నయనానందకరమైన దృశ్యాల చిత్రీకరించిన అత్యద్భుత సాహసోపేత గాథ.

జోసెఫ్ ఇ. లెవిన్ సమర్పించు:

"అటిలా ది హన్"

"ATTILA THE HUN"

(టెక్నికలర్)

తా॥ అంథాలాజీ సోఫియాలారెన్, ఆంథోనీక్విన్.

ప్యాలెస్- హైద్రాబాద్

శుక్ర, శని, ఆదివారం 4 ఆటలు: మ॥ 12-30, 3-30, 6-30, 9-30

—హాన్స్ పిక్చర్స్ రిలీజ్.

తెండర్ నోటీసు

మా మర్కజ్‌నగర్ ఫ్యాక్టరీ నుండి, హైదరాబాద్ అలమాబాద్ లోని, నిపాకర్ఫెక్షనరీ ఫ్యాక్టరికి 15-1-66 నుండి 1966 డిశంబర్ ఆఖరు వరకు లారీలద్వారా నెలకు 900 చక్కెరబస్తాలను రవాణాచేయుటకై తెండర్లు కోరబడుచున్నవి. కొటేషన్లు ప్రతిబస్తాకు చక్కెర 100 కిలోగ్రాముల తూనికపద్ధతిపై వుండవలెను. తెండరుదార్లు తమ స్వంతంగావున్న లారీల సంఖ్యను పేర్కొనాలి. ఏ కారణము చూపక కొంతభాగంకాని పూర్తిగాకాని తెండర్లు అంగీకరించుట, లేక నిరాకరించుటకు మేనేజిమెంటువారు హక్కు కలిగియున్నారు మరియు కొటేషన్లు స్వీకరించినతరువాత తెండరుదార్లతో సంప్రదింపులు కూడా చేయుదురు.

కొటేషన్లు రు. 200/- ధరావతు పైకంతో 10-1-66 సోమవారం సా॥ 3-0 గం॥ యీ కార్యాలయానికి అందజేయవలెను.

గెలుపొందిన తెండర్‌దారు రు. 25,000/- వరకు సెక్యూరిటీతో అవసరమయిన అగ్రిమెంటుకాండు వ్రాసియివ్వవలెను.

ఖలేమైదాన్‌రోడ, హైదరాబాద్-అం.ప్ర } సేల్స్ & పర్చేజ్ ఆఫీసర్, నిజాంనగర్ ఫ్యాక్టరీ లిమిటెడ్

ప్రతివాదులు హాజరగుటకై సమన్లు

హైదరాబాద్ (పశ్చిమ) మున్సిఫ్ మేజిస్ట్రేట్ కోర్టులో

ఓ. ఎస్. నెం: 87 ఆఫ్ 1965

మీర్ ఖలీద్‌కమాల్ సైఫుల్లాఖాన్ — వాది

మరియు

(1) రామచంద్రయ్య జోషి
(2) ఎమ్. అంజయ్య జోషి } ప్రతివాదుల మధ్యన

(1) రామచంద్రయ్య జోషి, తండ్రి గుండయ్య
(2) ఎమ్ అంజయ్యజోషి, తండ్రి గుండయ్య
ఇద్దరి నివాసము గగన్‌పహాడ్, C/O వెంకటరెడ్డి, గుమాస్తా, మొకద్దం కోర్టాలి.

పైన పేర్కొన్నవాది, మీ పైన నిర్ణీతచర్యలకై కోనుటకై కోర్టులో తేను నమోదుచేసియున్నాడు మరియు అట్టి సమన్లు మీకు జారీచేయబడి ముట్టకుండా వాపసువచ్చియున్నవి. కావున మీరు 6-1-1966 ఉ॥ 11-0 గంటలకు స్వయంగా కాని లేక వకీలుద్వారాకాని కోర్టులో హాజరుకావలెను. లేనియెడల తేను విచారించి ఎక్స్‌పార్టీ తీర్మానం చేయబడును.

బంకట్ లాల్ మథన
వాదికరపు అడ్వొకేట్,
తేది: 1-1-1966

మొదటిసారి అందరూ స్త్రీలే

ఆంధ్రదేశములో అఖండ కీర్తిన 40 మంది నటవర్గముతో

హైద్రాబాద్ - గాంధీభవనములో

8-1-66 రాత్రి 10 గం. శనివారం

ది. ఆంధ్రా ఆర్టిస్టు అసోసియేషన్ (రిజిస్టర్డు 58/61) వారిచే

* కురుక్షేత్రం *

కృష్ణుడు: శ్రీమతి రాజేశ్వరి, వేము రి రామయ్య (బి.యల్.బి.శాం) పీరపాటి వి. వి. సుబ్బారావు.
అర్జు ధర్మ : శ్రీమతి టి. కనకం, వి. వి. బిహ్మాయ్య చిరుమామిళ్ల.
భీము : వి. మారిశాబు, గుడిమెట్ల సుబ్బారావు.
దుర్యో : విక్రమరామారావు, అ